


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 135 | ఆదివారం 18 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 135 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 18 SUNDAY January 2026 PAGES : 8 Rs :2-00


## కాకినాడలో ఏఎమ్ గ్రీన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- కాకినాడలో రూ.18 వేల కోట్ల ఏఎమ్ గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన
- రాష్ట్రానికి ఈ ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ అవుతుందన్న సీఎం చంద్రబాబు
- ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమగా రూపకల్పన
- 2027 జూన్ నాటికి ప్రాజెక్టు తొలి దశ ఉత్పత్తి ప్రారంభం
- రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ప్రకటన




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను 'గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యమని, పర్యావరణహిత ఇంధన ఉత్పత్తిలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలుపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కాకినాడలో సుమారు రూ.18 వేల కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న 'ఏఎమ్ గ్రీన్ అమ్మోనియా' ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు రాష్ట్ర భవిష్యత్తుకు ఒక 'గేమ్ ఛేంజర్'గా నిలవనుందని, ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమగా ఇది చరిత్ర సృష్టించనుందని అన్నారు.భవిష్యత్తు మొత్తం గ్రీన్ ఎనర్జీదేనని, ఈ క్రమంలో గ్రీన్ అమ్మోనియా కీలక పాత్ర పోషించనుందని చంద్రబాబు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హరిత ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నారని గుర్తుచేశారు. "2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాతో మరో ముందడుగు వేస్తున్నాం. 2027 జూన్ నాటికి ఈ ప్రాజెక్టు మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది" అని ఆయన ప్రకటించారు. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందని, కాలుష్యం కారణంగా సముద్ర జీవావరణంలో పెను మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న సహజ వనరులు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ఎంతో అనుకూలమని ముఖ్యమంత్రి తెలిపారు. వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం, రానున్న 20 పోర్టులు, రాష్ట్రంలో పుష్కలంగా లభించే సౌర, పవన విద్యుత్ వనరులు మనకు వరమని పేర్కొన్నారు. సాంస్కృతిక విలువలను కాపాడుకుంటూనే, ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా సొంత ఊరిని మర్చిపోకూడదని హితవు పలికారు. గొప్ప ఆలోచనలను ఆచరణలో పెట్టేవారు అరుదుగా ఉంటారని, అలాంటి వారిలో పారిశ్రామికవేత్త చలమలశెట్టి అనిల్ ఒకరని ప్రశంసించారు.గతంలో ఎన్టీఆర్ చొరవతోనే కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ పరిశ్రమ వచ్చిందని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఈ గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుతో కాకినాడ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే ఏ నిర్ణయాన్నైనా తక్షణమే అమలు చేస్తుందని స్పష్టం చేశారు. "2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చూడాలన్నదే నా ఆకాంక్ష. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి ఎంతో మేలు జరుగుతుంది. ప్రకృతి సేద్యం పెరగడమే మనందరి ఆరోగ్యానికి శ్రీరామరక్ష" అని అన్నారు. రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని రైతులకు పిలుపునిచ్చారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే వీలుంటుందని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గొప్ప బలాన్ని ఇస్తుందని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, కాకినాడ ప్రాంతం ఒక కీలక పారిశ్రామిక, హరిత ఇంధన కేంద్రంగా అభివృద్ధి చెందనుంది.

## తెలంగాణలో కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారు




హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలోని కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. 121 మున్సిపాలిటీల్లో ఎస్టీలకు 5, ఎస్సీలకు 17, బీసీలకు 38 మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవులను కేటాయించారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఈ మేరకు మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

**వివిధ కార్పొరేషన్‌లకు ఖరారు చేసిన రిజర్వేషన్లు**

వివిధ కార్పొరేషన్‌లకు ఖరారు చేసిన రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్‌కు ఎస్టీ జనరల్, రామగుండం కార్పొరేషన్‌కు ఎస్సీ జనరల్, మహబూబ్ నగర్ కార్పొరేషన్ బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్ బీసీ జనరల్, కరీంనగర్ కార్పొరేషన్ బీసీ జనరల్, జీహెచ్ఎంసీ మహిళ జనరల్, గ్రేటర్ వరంగల్ జనరల్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్ కార్పొరేషన్‌లలో మహిళ జనరల్‌ను ఖరారు చేశారు.

## సంగారెడ్డిలో మళ్లీ పోటీపై జగ్గారెడ్డి శపథం..! కీలక నిర్ణయం..!



హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేతల్లో ఒకరైన తూర్పు జయప్రకాష్ రెడ్డి (జగ్గారెడ్డి) గత అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. గతంలో పలుమార్లు ఇక్కడి నుంచే గెలిచిన ఆయన.. గత ఎన్నికల్లో మాత్రం అనూహ్యంగా ఓడిపోయారు. అదీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సమయంలో సంగారెడ్డిలో ఓటమి ఆయన్ను తీవ్రంగా కుంగదీస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఆయన ఇవాళ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు .సంగారెడ్డి నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ప్రభుత్వంలో మంత్రి అయ్యే అవకాశం సహా పలు ఛాన్స్ లు మిస్ చేసుకున్న జగ్గారెడ్డి.. మరోసారి ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేయబోనని ఇవాళ సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు ఆయన శపథం కూడా చేశారు. గత ఎన్నికల్లో స్వయంగా రాహుల్ గాంధీ వచ్చి తనకు ఓటేయాలని ప్రచారం చేసినా ఇక్కడి ప్రజలు మాత్రం ఓడించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తాను వచ్చేసారి ఇక్కడ పోటీ చేయబోన్నారు. సంగారెడ్డిలోని గంజి మైదానంలో ఇవాళ జరిగిన ఓ కార్యక్రమంలో తన భార్య నిర్మలతో కలిసి పాల్గొన్న జగ్గారెడ్డి స్థానిక ప్రజలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తన ఓటమికి సంగారెడ్డిలో పేద ప్రజలు కారణం కాదని, మేధావులు, పెద్దలేనని తెలిపారు. రాహుల్ గాంధీ తన భుజంపై చేయి వేసి మరీ గెలిపించాలని కోరినా ఇక్కడి ప్రజలు తనకు ఓటేయలేదని జగ్గారెడ్డి గుర్తుచేసుకున్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో సంగారెడ్డి నుంచి తన భార్య నిర్మల పోటీ చేసినా ఆమెకు కూడా ప్రచారం చేయబోనని, ఇతర నియోజకవర్గాల్లో అయితే ప్రచారం చేస్తానని ప్రకటించారు.

## బీఆర్ఎస్ పార్టీ ముక్కలవడం ఖాయం: రాంచందర్ రావు




హైదరాబాద్:రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు బీజేపీ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చూపిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు ఐదు వేల సర్పంచ్ స్థానాల్లో పోటీ చేశామని, గతంతో పోలిస్తే బీజేపీ గెలుపు సంఖ్య పెరిగిందని చెప్పారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలపడుతోందనేందుకు స్పష్టమైన నిదర్శనమన్నారు.బీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని... ఆ పార్టీ ముక్కలవడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు గుప్పిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల రాజకీయాలకు పరిమితమైందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతోందని, అయినా కాంగ్రెస్ కేంద్ర పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

## మహారాష్ట్రలో మా విజయం ప్రజల విశ్వాసానికి నిదర్శనం: ఓవైసీ

హైదరాబాద్:మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సంచలన విజయాలను నమోదు చేసింది. ఔరంగాబాద్, ముంబై, నాగ్‌పూర్ వంటి కీలక నగరాల్లో పార్టీ తన ఉనికిని బలంగా చాటుతూ, మొత్తం 125 మంది కార్పొరేటర్లను గెలిపించుకుంది. ఈ విజయంపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ హర్షం వ్యక్తం చేశారు. తమ అభ్యర్థులను గెలిపించినందుకు మహారాష్ట్ర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని ప్రతిపక్షాలకు హితవు పలికారు.మహారాష్ట్రలో తమ పార్టీకి వచ్చిన విజయం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని చెప్పారు. ఓటమి ఎదుర్కొన్న పార్టీలు తమను నిందించకుండా తమ వైఫల్యాలపై ఆలోచించాలని హితవు పలికారు. పార్టీ గుర్తుపై గెలిచిన అభ్యర్థులు పార్టీతోనే ఉంటారని విశ్వాసం వ్యక్తం చేసిన ఓవైసీ, తమ కార్పొరేటర్లను ఏకతాటిపై ఉంచేందుకు అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎంఐఎం సిద్ధమవుతోందని, ఆసక్తి ఉన్న అభ్యర్థుల పేర్లను పార్టీ ఇప్పటికే కోరిందని తెలిపారు.

## ఎన్‌కౌంటర్‌లో కోటి రూపాయల రివార్డ్ ఉన్న మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు మృతి



హైదరాబాద్:మావోయిస్టు పార్టీకి మరో కీలక ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు, మోస్ట్ వాంటెడ్ నేత పాపారావు అలియాస్ మోంగు ఉన్నాడు. దక్షిణ బస్తర్ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలకు వ్యూహకర్తగా పాపారావు వ్యవహరిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్లలో సీనియర్ నేతలు మృతి చెందిన తర్వాత మిగిలిన టాప్ లీడర్లలో ఒకరిగా పాపారావు కొనసాగుతున్నాడు.పాపారావు కదలికలపై సమాచారం అందడంతో ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, కోబ్రా దళాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో పాపారావుతో పాటు మరో మావోయిస్టు మరణించాడు. పాపారావుపై కోటి రూపాయల వరకు రివార్డు ఉంది. ఘటన స్థలంలో ఏకే రైఫిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గతేడాది ఈ అడవుల్లోనే తప్పించుకున్న పాపారావు, ఇప్పుడు అదే ప్రాంతంలో మృతి చెందడం గమనార్హం.

## నల్గొండ ఇక కార్పొరేషన్... సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్: నల్గొండ పట్టణానికి మున్సిపల్ కార్పొరేషన్ హోదా లభించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నల్గొండను కార్పొరేషన్‌గా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో నల్గొండను ఒక 'సూపర్ స్మార్ట్ సిటీ'గా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. కార్పొరేషన్ హోదా రావడంతో ఇకపై అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు పొందే అవకాశం కలిగిందని మంత్రి కోమటిరెడ్డి వివరించారు. కేవలం 25 నెలల్లోనే ఈ హోదాను సాధించామని, దీనివల్ల గతంతో పోలిస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో చేపట్టనున్న అభివృద్ధి ప్రణాళికలను కూడా ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్‌తో పాటు రూ.700 కోట్లతో ఓఆర్ఆర్, ధర్వేశిపురం వరకు 6 లైన్ల రహదారి నిర్మిస్తామని తెలిపారు. అలాగే, ఏఎంఆర్‌పీ కాలువల లైనింగ్ కోసం రూ.450 కోట్లు కేటాయించనున్నట్టు వెల్లడించారు. బ్రహ్మంగారి గుట్ట – లతీఫ్ సాబ్ దర్గా గుట్టలను కూడా అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు.రాజకీయాలకు అతీతంగా నల్గొండను హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్పొరేషన్ అభివృద్ధికి శాంతి, సామరస్యాలతో అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# అన్న క్యాంటీన్ పనులను వేగవంతం చేయాలి: కలెక్టర్ వినోద్ కుమార్

**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 17:**
అన్న క్యాంటీన్ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. శనివారం, మార్టూరు నగరం, సంపత్ నగర్లో చివరి దశకు చేరుకున్న అన్న క్యాంటీన్ పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి, కార్మిక వర్గ ప్రజలకు, చిరు ఉద్యోగులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పౌష్టికాహారాన్ని అతి తక్కువ ధరకే అందించాలనే సంకల్పంతో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తుందని ఆయన చెప్పారు. మార్టూరు నగరం, సంపత్ నగర్ లోని సర్వే నంబర్ 600/సి లోని 30 సెంట్లు కమ్యూనిటీ స్థలంలో అన్న క్యాంటీన్ కొరకు 5 సెంట్ల స్థలాన్ని కేటాయించి పనులు చేపట్టడమైనదని, పనులు చివరి దశకు చేరుకున్నాయని ఆయన తెలిపారు. ఈ అన్న క్యాంటీన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా త్వరలో ప్రారంభిస్తారని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు పై నగర ప్రజల స్పందనను ఆయన తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ పక్కనే



ఉన్న పరిసరాలను ఆయన పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎంఎస్ఎమ్ ఈ పార్కుల ఏర్పాటుకు మార్టూరు మండలం నాగరాజు పల్లెలో నిర్దేశించిన స్థలమును జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పరిశీలించారు. నాగరాజు పల్లెలోని సర్వేనెంబర్ 445,453,476 లోని 85 ఎకరాల అసైన్మెంట్ భూమిని ఎం ఎస్ ఎంఈ పార్క్ ఏర్పాటుకు నిర్దేశించినట్లు ఆ స్థలాన్ని మ్యాప్ ద్వారా మార్టూరు తాహసిల్దారు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటుకు ముందుగా నిర్దేశించిన సర్వే నెంబర్ 475లోని 53 ఎకరాల ప్రభుత్వ కొండ పోరంబోకు స్థలాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఆ స్థల వివరాలను మ్యాప్ ద్వారా తాహాసిల్దార్ కలెక్టర్ కు వివరించారు . మొదటగా ఎంఎస్ ఎంఈ పార్క్ ఏర్పాటుకు నిర్దేశించిన ఈ స్థలాన్ని కాకుండా మరొక స్థలాన్ని ప్రతిపాదనకు గల కారణాలపై జిల్లా కలెక్టర్ తహసిల్దార్ని ఆరా తీశారు. ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటుకు మొదటగా నిర్దేశించిన సర్వేనెంబర్ 475, రెండోసారి నిర్దేశించిన సర్వే నెంబర్ 445,453,476 లలో ఏ ప్రదేశంలో ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటుకు సాధ్య,సాధ్యం పరిశీలించి నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి, మార్టూరు తహసిల్దార్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, మార్టూరు తాహాసిల్దార్ ప్రశాంతి, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ కొరకు నమోదు చేసుకోండి

రాయల్ జర్నలిజం (కాకుమాను) 2026–27 ఆర్థిక సంవత్సర వార్షిక ఆదాయం అవసరాల మరియు విద్యుత్ రిటైల్ ధరలపై ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా విద్యుత్ నియంత్రణ మండలి చేపట్టనున్న ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా తమ పేర్లను ఆన్లైన్లో ముందుగా నమోదు చేసుకోవాలని కాకుమాను విద్యుత్ శాఖ ఏఈ పఠాన్ మౌలాలి ఖాన్ శనివారం తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యాలయం తిరుపతి నందు ఈనెల 20వ తేదీన మరియు 22 23 తేదీలలో తుమ్మలపల్లి కళాక్షేత్రం హనుమాన్ పేట విజయవాడ నందు 27వ తేదీన 14 నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరుగు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలుపగలరని ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థులకు ఈ కేవైసీ పూర్తి చేయాలి:కలెక్టర్





**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 17:**
అక్షర ఆంధ్ర– ఉల్లాస్ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపై ఎంపీడీవోలు, ఎంఈఓ లతో శనివారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం లక్ష్యం మేరకు మార్చినాటికి 51,786 మంది వయోజనులకు అక్షరాభ్యాసం చేయాలని కలెక్టర్ చెప్పారు. ఆ దిశగా అధికారులు పనిచేయాలని, శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన యాప్ లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విద్యార్థుల బయోమెట్రిక్ నవీకరణ 7,651 పెండింగ్ లో ఉందని, తక్షణమే లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. తల్లికి వందనం పథకం కింద 650 మందికి సాంకేతిక సమస్యలతో నగదు అందలేదని, వాటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. జిల్లాలో 685 మంది డ్రాప్ అవుట్స్ ఉన్నట్లు గుర్తించామన్నారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పాఠశాలలకు ఎందుకు వెళ్లడం లేదో విచారణ జరపాలని ఆదేశించారు. ఈ అంశంపై అధికారులలో నిర్లక్ష్యం ఉండరాదని సూచించారు. సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఎంపిక చేసిన కుటుంబాల సర్వే వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. సచివాలయాల సిబ్బంది ఆన్ లైన్ హాజరు కచ్చితంగా ఉండాలన్నారు. వివిధ రకాల పన్నుల రూపంలో వచ్చిన నగదను ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు చెల్లించాలని ఆదేశించారు. సచివాలయాల సిబ్బంది డిప్యూటేషన్ రద్దు చేస్తామన్నారు. కలెక్టర్ ద్వారా అనుమతి ఉన్న వారికి మాత్రమే డిప్యూటేషన్ లు ఉంటాయని, మిగిలినవన్నీ రద్దుచేసి వారి స్థానంలో పనిచేయాలన్నారు. సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని తెలిపారు. ఆ సమయంలో గైర్హాజరు ఉంటే వారిపై తక్షణమే చర్యలు ఉంటాయని సూచించారు. ఈ సమావేశంలో వయోజన విద్య జిల్లా నోడల్ ఆఫీసర్ మధుసూదన్ రావు, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఆఫీస్ పనితీరుపై సమీక్ష సమావేశం

- సిబ్బంది సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు ఈ ఆఫీస్ ఒక వేదికగా.
- భవిష్యత్తులో పూర్తిగా పేపర్‌లెస్ విధానంలోనే అన్ని సేవలు అందించాలి
- ఈ ఆఫీస్ నిర్వహణపై డీపీఓ అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 17:
భవిష్యత్తులో పేపర్ వినియోగం లేకుండా సాంకేతికత ద్వారానే పోలీస్ శాఖ సేవలు అందించడంలో ఈ ఆఫీస్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ప్రభుత్వ పరిపాలనలో భాగంగా ఈ–ఆఫీస్ విధానంపై బాపట్ల జిల్లా ఎస్పీ శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్, డిపిఓ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో సిబ్బంది సౌకర్యార్థం మరియు పారదర్శక సేవలు అందించేందుకు ఈ–ఆఫీస్ విభాగం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కాగితాన్ని ఉపయోగించకుండా కేవలం సాంకేతికత ద్వారానే వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యమని, దీనికి సంబంధించి డి.పి.ఓ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, డిఎస్పీ కార్యాలయాలు, జిల్లా పోలీస్ కార్యాలయం ఇలా ప్రతి విభాగం ఈ–ఆఫీస్‌తో అనుసంధానం కాబోతున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. దీనివల్ల ఎటువంటి పేపర్ ఉపయోగించకుండా అత్యంత వేగంగా, పారదర్శకంగా ఫైళ్ల కదలిక ఉంటుందని వివరించారు. ఇప్పటికే పోలీస్ శాఖలో ఎంప్లాయి సర్వీస్ మాడ్యూల్స్ ప్రక్రియను 100% పూర్తి చేసిన మొట్టమొదటి జిల్లాగా బాపట్ల పోలీస్ శాఖ నిలిచిందని పేర్కొన్నారు. ఈ విధానం అమలులోకి రావడం వల్ల సిబ్బందికి కావాల్సిన సెలవులు, ఇతర సేవలు అన్నీ అంతర్జాల వేదికగానే అందుతాయని, దీనివల్ల సిబ్బందికి సమయం ఆదా అవ్వడమే కాకుండా కార్యాలయాల చుట్టూ తిరిగే ప్రయాణ భారం కూడా తగ్గుతుందని తెలిపారు. ఫైల్స్ పోతాయనే ఆందోళన ఉండదని, ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు పెండింగ్‌లో ఉన్న సమస్యలపై పర్యవేక్షణ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ప్రక్రియపై



సిబ్బందికి త్వరలోనే శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరావు, సోషల్ మీడియా సెల్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ, ఇతర పోలీస్ అధికారులు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# దానకర్ణుడు గరుడాచలం నాయుడు ఆశయాలకు పునరుజ్జీవం!

- 93 ఎకరాల భూదాత వారసత్వాన్ని కాపాడుకుందాం
- ఎమ్మెల్యే నరేంద్ర వర్మ నిర్ణయంపై హర్షం.. త్వరలో విగ్రహావిష్కరణ



**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 17:**
బాపట్ల ప్రాంత కీర్తిని దశదిశలా చాటిన అపర దానకర్ణుడు, బందరు వాస్తవ్యులు పేరం గరుడాచలం నాయుడు సామాజిక ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు విన్నకోట సురేష్ పిలుపునిచ్చారు. శనివారం బాపట్లలోని ఎమ్మెల్సీ నివాసంలో విన్నకోట సురేష్, గుంటుపల్లి తులసి కుమారి, జనసేన నాయకులు కలిసి మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. చారిత్రాత్మక తూర్పుసత్రం భూముల పరిరక్షణ, అభివృద్ధిపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గరుడాచలం నాయుడు త్యాగ నిరతిని కొనియాడారు. 1850వ సంవత్సరంలోనే బాపట్ల తూర్పు సత్రానికి 23 ఎకరాల 47 సెంట్ల భూమిని దానం చేయడమే కాకుండా బాటసారుల ఆకలి తీర్చడానికి, నిరుపేదల నివాసం కోసం మొత్తం 93 ఎకరాల 81 సెంట్ల మాగాణి భూమిని ధారపోసిన మహనీయుడు ఆయన అని గుర్తు చేశారు. ఇంతటి ఘనచరిత్ర కలిగిన సత్రం భూములు నేడు ఆక్రమణల కోరల్లో చిక్కుకోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వందేళ్ల క్రితమే పేదల అంతిమ సంస్కారాల కోసం, అన్నదానం కోసం ఇంతటి భారీ భూమిని కేటాయించడం సామాన్యమైన విషయం కాదన్నారు. తూర్పు సత్రం పూర్వ వైభవం కోసం తాము పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తూర్పు సత్రానికి నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించడం గరుడాచలం నాయుడు విగ్రహాన్ని నెలకొల్పుతామని చెప్పడం బాపట్ల సంస్కృతిని గౌరవించడమేనని ఆయన ఎమ్మెల్యేను అభినందించారు. అనంతరం ఉమ్మారెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ బాపట్ల అభివృద్ధిలో గరుడాచలం నాయుడు వంటి మహనీయుల స్మరణ అవసరమని, సత్రం భూముల రక్షణలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు. తూర్పు సత్రం కమిటీ చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి మాట్లాడుతూ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, జనసేన నాయకులు విన్నకోట సురేష్ సంయుక్తంగా ఈ చారిత్రక వారసత్వాన్ని కాపాడటానికి తీసుకుంటున్న చొరవను పట్టణ ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. తూర్పు సత్రం కేవలం ఒక భవనం కాదని, అది బాపట్ల ప్రజల ఆత్మగౌరవమని నేతలు అభివర్ణించారు. ఆక్రమణల నుండి భూములను విడిపించి, అక్కడ నిరుపేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 పై అవగాహన సదస్సు

**రాయల్ జర్నలిజం (కర్లపాలెం), జనవరి 17:**
బాపట్ల మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ఆరోవ అదనపు కోర్టు జడ్జి కే .శ్యాం బాబు ఆదేశాల మేరకు కర్లపాలెం మండలం, కర్రపాలెం గ్రామ సచివాలయం నందు జరిగిన అవగాహన సదస్సులో ప్యానల్ అడ్వకేట్ దగ్గుమళ్ళి కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమాజంలో బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని సభ్య సమాజంలో బాల్య వివాహాలు వలన లింగ వివక్షతను రూపుమాపాలని, బాలికలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని, వారు సమాజంలో వివక్షతకే గురవుతారని, సామాజిక నష్టాలు కలుగుతాయని,



దేశానికి ఆర్థిక నష్టాలు వస్తాయని, బాలికలు జీవితాన్ని నష్టపోతారని అన్నారు. గృహహింసకు లోను అవుతారని, తద్వారా పేదరీకానికి నెట్టబడతారని, దీరకాలిక




ప్రభావాలకు, మానసిక ఒత్తిడికి, శారీరక బలహీనతకు, అనారోగ్యానికి గురవుతారని, మాతృ శిశు మరణాలు ఈ దేశంలో పెరుగుతున్నాయని అన్నారు. బాల్య వివాహాలను నివారించాలంటే అత్యవసర విభాగాలైన 1098,181,100 నంబర్లకు ఫోన్ చేసి నివారించాలని బాలికలకు విద్య ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. తల్లిదండ్రులకు సదరు చట్టాల పట్ల అవగాహన కలిగించాలని, బాల్య వివాహాలను అడ్డుకునే ధైర్యం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సదరు గ్రామ సచివాలయం పరిధిలో ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, గ్రామ సెక్రెటరీ పద్మావతి నయా న్యాయ సేవ అధికార సంస్థ వాలంటర్ కే జైషీల్ రావు పాల్గొన్నారు.

# దేవాలయాల భూముల పరిరక్షణకు సత్వర చర్యలు చేపట్టాలి

**నంద్యాల, :** లిదేవాలయాలకు చెందిన భూములు ఎలాంటి అక్రమాలకు గురికాకుండా సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ ఆర్డీఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో దేవాలయ భూముల పరిరక్షణ అంశంపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, బనగానపల్లె/డోన్ ఆర్డీఓ నరసింహులు, ఆత్మకూరు ఆర్డీఓ శివనాగజ్యోతి, దేవాదాయ శాఖ అధికారి మోహన్, జిల్లా రిజిస్ట్రార్‌తో పాటు దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడు తూ, దేవాలయ భూముల పరిరక్షణ బాధ్యత సంబంధిత కార్యనిర్వహణా ధికారులపై ఉందన్నారు. రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో దేవాదాయ శాఖ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొని దేవాలయాల పేర్లు సక్రమంగా నమోదు చేయించుకోవాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా దేవాలయ భూములు అక్రమ ఆక్రమణకు గురైనట్లయితే వెంటనే వాటిని గుర్తించి, తదుపరి సమావేశంలో చర్చించి ఆక్రమణదారులను తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేవాదాయ శాఖకు సంబంధించిన భూముల పేర్లను ఆన్లైన్‌లో మ్యూటేషన్ చేయించే విధంగా సంబంధిత మండల తహశీల్దార్లకు సూచనలు జారీ చేయాలని ఆర్డీఓలను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# వేడి నీళ్ల బకెట్ రూ.50.. మేడారంలో కుంభమేళా తరహాలో ఇలా..

హైదరాబాద్: ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క-సారలమ్మ దర్శనానికి భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. గద్దెల ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోవడంతో క్యూలైన్లు నిండిపోయాయి. ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో.. జంపన్న వాగు వద్ద పుణ్యస్నానాలు ఆచరించే భక్తుల అవసరాన్ని కొందరు వ్యాపారంగా మార్చుకున్నారు. కట్టెల పొయ్యిలపై నీటిని కాచి, ఒక్కో బకెట్ వేడి నీళ్లను 50 రూపాయలకు విక్రయిస్తున్నారు. గతంలో కుంభమేళాలో జరిగిన వ్యాపారాల తరహాలోనే ఇక్కడ కూడా వేడి నీళ్ల అమ్మకాలతో వేలల్లో సంపాదిస్తున్నారు.ములుగు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మేడారంలో భక్తుల సందడి కనిపిస్తోంది. రాబోయే సమ్మక్క-సారలమ్మ జాతరను పురస్కరించుకుని భక్తులు ముందస్తుగానే గద్దెల దర్శనానికి పోటెత్తుతున్నారు. మేడారం పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. ముఖ్యంగా వీకెండ్ కావడంతో రద్దీ మరింత పెరిగింది. సమ్మక్క, సారలమ్మల దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండాల్సి వస్తోంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో మేడారం వచ్చిన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు చల్లని నీటిలో స్నానం చేయలేక వేడి నీళ్ల కోసం వెతుకుతున్నారు. ఇదే అదనుగా భావించిన కొందరు స్థానికులు వినూత్న వ్యాపారానికి తెరలేపారు. జంపన్న వాగు పరిసరాల్లో కట్టెల పొయ్యిలను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున నీటిని కాస్తున్నారు.ఇలా కాచిన నీటిని బకెట్లలో నింపి ఒక్కో బకెట్ 50 రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు. గతంలో ఉత్తర భారతదేశంలో జరిగే కుంభమేళా వంటి సందర్భాల్లో పళ్లపుల్లలు అమ్మినట్లుగా.. ఇక్కడ వేడి నీళ్ల వ్యాపారం సాగుతోంది. ఈ వ్యాపారం ద్వారా రోజుకు వేల రూపాయలు సంపాదిస్తున్నారు. సాధారణ సౌకర్యాలు కల్పించాల్సిన చోట ఇలాంటి వ్యాపారాలు జరగడంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.భక్తుల రద్దీని తట్టుకునేందుకు ములుగు జిల్లా యంత్రాంగం, దేవాదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్ల ఏర్పాటు చేశారు. జంపన్న వాగు వద్ద భద్రతా చర్యలు, స్నానఘట్టాల వద్ద పరిశుభ్రత.. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాల కేటాయింపు.. భక్తులకు తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచడం చేశారు.మేడారం అడవి ప్రాంతం కావడం వల్ల చలి ఎక్కువగా ఉంటుందని.. వృద్ధులు, పిల్లలతో వచ్చే భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. జాతర తేదీలు దగ్గర పడుతుండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

## సికింద్రాబాద్ లో భారీగా మోహరించిన పోలీసులు- తీవ్ర ఉద్రిక్తత




హైదరాబాద్: సికింద్రాబాద్ లో అనూహ్య పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఈ ఉదయం నుంచి ఇక్కడ భారీగా పోలీసులు మోహరించారు. తమ ఆందోళనలో భాగంగా ఇక్కడ భారీగా తరలివచ్చిన భారత్ రాష్ట్ర సమితి నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని అదుపులోకి తీసుకున్నారు. నిరసన ప్రదర్శనలు, ర్యాలీలను ఎక్కడికక్కడ అడ్డుకుంటోన్నారు. దీంతో ఈ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చింది. సుదీర్ఘ చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ఆనవాళ్లను తుడిచివేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ ఈ ర్యాలీ నిర్వహించాలని తలపెట్టింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ దీనికి నాయకత్వం వహించారు. 'బచావో సికింద్రాబాద్ణ పేరుతో నేడు రైల్వే స్టేషన్ నుంచి శాంతి ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు.దీనికి భారీగా బీఆర్ఎస్ నాయకులు తరలివచ్చారు. నల్ల కండువాలను మెడలో వేసుకుని, నల్ల జెండాలను పట్టుకుని ర్యాలీకి హాజరయ్యారు. రేవంత్ రెడ్డి, పోలీసులు, కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు రైల్వే స్టేషన్ కు చేరుకుంటోండటంతో పోలీసులు వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ప్యారడైజ్, ఇతర ప్రాంతాల్లో వారిని అదుపులోకి తీసుకున్నారు.సికింద్రాబాద్ పేరును మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తోన్నారు. సికింద్రాబాద్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, దీని పేరు మార్చే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని తేల్చి చెబుతున్నారు. నల్ల జెండాలు, కండువాలు ధరించి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వైపు సాగుతున్న ర్యాలీని ప్యాట్నీ సెంటర్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు. అదుపులోకి తీసుకున్నారు.ఈ అరెస్టులపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టీ హరీష్ రావు స్పందించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యమే తమ ఏడవ గ్యారంటీ అని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ప్రశ్నించే గొంతుకలను పోలీసులతో అణచివేస్తూ నిరంకుశత్వమే తమ పాలసీ అని నిరూపిస్తున్నారని విమర్శించారు. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధన కోసం చేపట్టిన శాంతియుత ర్యాలీని అడ్డుకోవడం, కార్యకర్తలను అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని చెప్పి.. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని పోలీస్ రాజ్యంగా మార్చడం సిగ్గుచేటు అని హరీష్ రావు ధ్వజమెత్తారు. గాంధేయ మార్గంలో శాంతియుతంగా చేస్తున్న ర్యాలీని అడ్డుకోవద్దని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, నిర్బంధాలకు భయపడేది లేదని, చారిత్రక సికింద్రాబాద్ అస్తిత్వం కోసం తమ పోరాటం ఆగబోదని అన్నారు.

## మమతా బెనర్జీకి బిగ్ షాక్.. రూ.100 కోట్ల పరువు నష్టం దావా!



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ రాజకీయాలు మరోసారి దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ప్రతిపక్ష నేత, బీజేపీ ఎమ్మెల్యే సువేందు అధికారి ఏకంగా రూ. 100 కోట్ల పరువు నష్టం దావా వేశారు. తనను బొగ్గు కుంభకోణంతో ముడిపెడుతూ సీఎం చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని కామెంట్ చేశారు. ఆమె మాటలు తన ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు కోల్‌కతాలోని అలీపూర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.జనవరి 8, 9 తేదీలలో మమతా బెనర్జీ బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. బొగ్గు కుంభకోణానికి సంబంధించిన నిధులు సువేందు అధికారి ద్వారా కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు చేరుతున్నాయని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని మమత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన సువేందు.. తన న్యాయవాది ద్వారా వెంటనే మమతకు నోటీసులు పంపారు. దీంతో 72 గంటల్లోగా ఆ ఆరోపణలను నిరూపించాలని లేదంటే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అయితే ఈ నోటీసులకు నిర్ణీత సమయంలోగా మమతా బెనర్జీ నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో సువేందు అధికారి న్యాయ పోరాటానికి దిగారు. తాను మాట మీద నిలబడతానని.. సీఎం చేసిన కట్టుకథలు, నిరాధారమైన ఆరోపణల్లో కోర్టుకు ఈడ్చుతానని చెప్పన్నారు. అదే చేశానంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా మమతపై విరుచుకు పడ్డారు. అంతే కాకుండా ఈ కేసులో ఒకవేళ కోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చి, పరిహారం చెల్లించాలని ఆదేశిస్తే.. ఆ రూ.100 కోట్ల సొమ్మును తాను సొంతానికి వాడుకోనన్నారు. ఆ డబ్బు మొత్తాన్ని పూర్తిగా సేవా కార్యక్రమాలకు విరాళంగా ఇస్తానని ప్రకటించారు. టీఎంసీ ప్రభుత్వంపై వస్తున్న అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే వ్యక్తిగత దాడులకు దిగుతున్నారని ఫైర్ అయ్యారు.గతంలో మమతా బెనర్జీ మంత్రి వర్గంలో కీలక నేతగా ఉన్న సువేందు అధికారి.. 2021 అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీలో చేరారు. నాటి నుంచి ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా వైరం సాగుతోంది. కాగా నందిగ్రామ్ ఎన్నికల్లో సువేందు చేతిలో మమతా ఓటమి పాలయ్యారు.

## హైదరాబాద్ మెట్రోపై.. సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ.. ఏమన్నారంటే..



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ సంస్థ నుండి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ బదిలీకి సంబంధించిన ఒప్పందాలు పూర్తయితేనే రెండో దశ పనులపై కేంద్రం చర్యలు తీసుకుంటుందని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. మెట్రో అభివృద్ధి కోసం ఏర్పాటు చేయాల్సిన సంయుక్త కమిటీకి రాష్ట్రం తరఫున ఇద్దరు అధికారుల పేర్లను వెంటనే ప్రతిపాదించాలని కోరారు.హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ పనులకు సంబంధించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాశారు. ఈ లేఖలో మెట్రో ప్రాజెక్టు భవిష్యత్తు, నిర్వహణ బాధ్యతలు.. కేంద్ర ప్రభుత్వ సహకారంపై కీలక అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ సంస్థ నుండి రాష్ట్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవడంపై స్పష్టత కోరారు.హైదరాబాద్ మెట్రో మొదటి దశను ప్రస్తుతం ఎల్ అండ్ టీ సంస్థ నిర్వహిస్తోంది. అయితే.. దీనిని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకుని నడుపుతుందని గతంలో ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. దీనిపై తాను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో చర్చించినట్లు తెలిపారు. మెట్రో రెండో దశ పనులు వేగవంతం కావాలంటే.. ముందుగా మొదటి దశకు సంబంధించిన ఒప్పందాలు, ఆర్థిక లావాదేవీలు, బదిలీ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి స్పష్టం చేసినట్లు లేఖలో పేర్కొన్నారు.మెట్రో రెండో దశ నిర్మాణ సన్నాహాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో ఒక సంయుక్త కమిటీని ఏర్పాటు చేయాలని ఇప్పటికే నిర్ణయించారు. ఈ కమిటీలో కేంద్రం తరఫున ఇద్దరు, రాష్ట్రం తరఫున ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా ఉండాలి. కేంద్ర ప్రభుత్వం తన వంతు ప్రక్రియను సిద్ధం చేసినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారుల పేర్ల ప్రతిపాదన ఇంకా అందలేదని కిషన్ రెడ్డి తెలిపారు. రెండో దశ మెట్రో నిర్మాణానికి కేంద్రం ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకరించిందని, రాష్ట్రం నుంచి అధికారుల పేర్లు వస్తే పనులు ముందుకు సాగుతాయని ఆయన వివరించారు.హైదరాబాద్ నగరం నలుమూలలకు మెట్రో సౌకర్యాన్ని విస్తరించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. విమానాశ్రయం మార్గం, ఇతర రద్దీ ప్రాంతాలను కలిపేలా రెండో దశ ప్రణాళికలు సిద్ధమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని.. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బదిలీ ప్రక్రియ , అధికారుల నియామకం పూర్తయితేనే కేంద్రం తదుపరి నిధులను విడుదల చేసే అవకాశం ఉంటుంది.

## ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు అకాల వర్షాలు.. ఆ తర్వాతే అసలు మ్యూజిక్ స్టార్ట్



హైదరాబాద్: రాబోయే 2026 ఎండాకాలం వాతావరణంపై నిపుణులు కీలక అంచనాలు వెల్లడించారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతున్న ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వాతావరణంలో భారీ మార్పులు రానున్నాయి. ఎండాకాలం మొదటి సగం అంటే ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంది.. దీనివల్ల ఉష్ణోగ్రతలు సాధారణంగానే ఉంటాయి. అయితే, మే నెల నుంచి జూన్ మధ్య వరకు పరిస్థితి మారుతుంది. ఆ సమయంలో తీవ్రమైన వడగాల్పులు వీస్తాయని, ఎండలు నిప్పులు చెరుగుతాయని హెచ్చరిస్తున్నారు.రాబోయే 2026 ఎండాకాలం గురించి వాతావరణ నిపుణులు ముందస్తు అంచనాలను విడుదల చేశారు. ముఖ్యంగా పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతున్న 'ఎల్ నినో' ప్రభావం వల్ల ఈ ఏడాది వాతావరణంలో పెను మార్పులు వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అంటే ఈ ఏడాది ఎండల తీవ్రత విపరీతంగా ఉండనుంది.

ఈ ఏడాది ఎండాకాలం రెండు విభిన్న దశల్లో ఉండబోతోంది. మొదటి భాగంలో అంటే ఫిబ్రవరి రెండో వారం నుండి ఏప్రిల్ వరకు వాతావరణం కాస్త చల్లగానే ఉంటుంది. అక్కడక్కడా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీనివల్ల ఏప్రిల్ వరకు ఎండ తీవ్రత మనకు పెద్దగా అనిపించకపోవచ్చు. సాధారణ ఉష్ణోగ్రతలే నమోదయ్యే అవకాశం ఉంది.అయితే.. రెండో భాగం మాత్రం చాలా ప్రమాదకరంగా ఉండబోతోంది. మే నెల నుండి జూన్ మధ్య వరకు ఎండలు నిప్పులు చెరుగుతాయని అంచనా. ఈ సమయంలో తీవ్రమైన వడగాల్పులు వీస్తాయి. ఆకాశం పొడిగా మారి.. ఉక్కపోత భరించలేనంతగా పెరుగుతుంది. ఈ పరిస్థితి దాదాపు 2023లో మనం చూసిన ఎండలను తలపిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

**ఎల్ నినో ప్రభావం..**

వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులకు 'ఎల్ నినో' ప్రధాన కారణం. ఇది సముద్రపు నీటి ఉష్ణోగ్రతను పెంచి, గాలి దిశలను మార్చేస్తుంది. దీనివల్ల మన దేశానికి వర్షాలను మోసుకొచ్చే నైరుతి రుతుపవనాలు ఈసారి ఆలస్యంగా వచ్చే అవకాశం ఉంది. ఎప్పుడూ జూన్ మొదటి వారంలో రావాల్సిన వానలు, ఈసారి కాస్త ఆలస్యం కావచ్చు. దీనివల్ల రైతులు తమ సాగు పనుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మే నెలలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. ఎల్ నినో పరిస్థితులు బలపడితే.. జూన్ నెలలో కూడా వానలు పడకుండా ఎండలు కొనసాగే ప్రమాదం ఉంది. ప్రజలు ఇప్పటి నుండే ఎండల నుంచి రక్షణ పొందేలా ప్రణాళికలు వేసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా నీటి కొరత రాకుండా జాగ్రత్త పడాలన్నారు.

## 2 వేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులు, ఇక టెన్షన్ ఫ్రీ జర్నీ




హైదరాబాద్: తెలంగాణలో ప్రజా రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. పర్యావరణ హితమైన ప్రయాణాన్ని ప్రోత్సహిస్తూ.. టీజీఎస్ఆర్టీసీ 2 వేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతోంది. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చడంతో పాటు, ప్రయాణికుల రద్దీని తగ్గించి, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడం దీని లక్ష్యం.తెలంగాణ ప్రజా రవాణా రంగంలో సరికొత్త విప్లవం రాబోతోంది. పర్యావరణ హితమైన ప్రయాణాన్ని చేరువ చేస్తూ.. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (౧+టూ=ుజ) అమ్ములపొదిలోకి ఏకంగా 2 వేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులు చేరనున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం ఈ-డ్రైవ్ణ పథకం కింద ఈ బస్సులను తెలంగాణకు కేటాయిస్తూ కేంద్రం అధికారికంగా ఆమోదం తెలిపింది. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడమే కాకుండా.. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం.ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ యాజమాన్యం ఈ 2 వేల బస్సులను వివిధ రకాలుగా వర్గీకరించింది. ఇందులో లో-ఫ్లోర్, సెమీ లో-ఫ్లోర్, స్టాండర్డ్ ఏసీ, మినీ ఎలక్ట్రిక్ బస్సులు ఉన్నాయి. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులు సులభంగా బస్సు ఎక్కేందుకు వీలుగా 'లో-ఫ్లోర్ణ బస్సులకు ప్రాధాన్యతనిస్తున్నారు. తయారీ సంస్థలు ఈ బస్సులను దశలవారీగా సరఫరా చేయనున్నాయి. ఇక ఆర్థిక లావాదేవీల విషయానికి వస్తే.. బస్సు రకాన్ని బట్టి కిలోమీటరుకు కనిష్ఠంగా రూ. 54.91 నుండి గరిష్ఠంగా రూ. 66.90 వరకు అద్దెను ఖరారు చేసినట్లు సమాచారం.హైదరాబాద్‌లోని పాతబస్తీ వంటి అత్యంత జనసాంద్రత కలిగిన ప్రాంతాల్లో ప్రయాణం ఇప్పుడు సులభతరం కానుంది. ఇక్కడి ఇరుకైన రహదారులపై భారీ బస్సులు తిరగడం సవాలుగా మారిన నేపథ్యంలో.. ఆర్టీసీ తొలిసారిగా ఎలక్ట్రిక్ మినీ బస్సులను ప్రవేశపెడుతోంది. ఈ మినీ బస్సులు గల్లీల్లో కూడా సులభంగా ప్రయాణించగలవు. దీనివల్ల పాతబస్తీ వాసులకు రవాణా ఇబ్బందులు తప్పుతాయి. వీటితో పాటు, పొరుగు జిల్లాల నుండి వచ్చే ప్రయాణికుల కోసం చౌటుప్పల్-దిల్‌సుఖ్‌నగర్ వంటి కీలక మార్గాల్లో స్టాండర్డ్ ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి.మెట్రో ప్రయాణికుల కోసం 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ'ని మెరుగుపరిచేందుకు ఈ బస్సులను ఫీడర్ సర్వీసులుగా వినియోగించనున్నారు. మెట్రో స్టేషన్ల వద్ద దిగిన ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఈ మినీ బస్సులు ఎంతో ఉపయోగపడతాయి. డీజిల్ బస్సుల స్థానంలో ఇవి రావడం వల్ల కార్బన్ ఉద్గారాలు తగ్గి పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుంది. ప్రస్తుతం బస్సుల్లో ఉన్న విపరీతమైన రద్దీని తగ్గించి, ప్రయాణికులకు సుఖమయమైన, కాలుష్య రహితమైన ప్రయాణాన్ని అందించనున్నారు.

# మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి భారీ షాక్..

అమరావతి :మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో జనవరి 22న విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. 2019-2024 మధ్య మద్యం విధానంలో భారీగా లంచాలు, నిధుల మళ్లింపు ఆరోపణలపై ఈ దర్యాప్తు జరుగుతోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురిని విచారించగా, తాజాగా విజయసాయి రెడ్డికి నోటీసులు రావడం కలకలం రేపుతోంది.మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి భారీ షాక్ తగిలింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హైదరాబాద్ విభాగం ఆయనకు నోటీసులు జారీ చేసింది. ంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో విజయసాయి రెడ్డిని విచారణకు హాజరు కావాల్సిందిగా ఆదేశించింది. జనవరి 22న ఈడీ ముందు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. 2019 నుండి 2024 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసిన మద్యం విధానంపై దర్యాప్తులో భాగంగా విజయసాయి రెడ్డిని ప్రశ్నించనున్నట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద ఈ దర్యాప్తు జరుగుతోంది.ఏపీ లిక్కర్ స్కామ్‌లో భారీగా లంచాలు తీసుకోవడం, నిధులు మళ్లించడం వంటి ఆరోపణలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. మద్యం కేసులో ఇప్పటికే పలువురు ప్రముఖులను విచారించగా.. తాజాగా విజయసాయి రెడ్డికి నోటీసులు జారీ కావడం సంచలనంగా మారింది. ఈ కేసును ఆంధ్రప్రదేశ్ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (ూ×ు) కూడా విచారిస్తోంది. సిట్ ప్రకారం, గత వైసీపీ ప్రభుత్వం కొత్త మద్యం విధానం ద్వారా సరఫరాదారుల నుండి 15 నుంచి 20 శాతం వరకు లంచాలు వసూలు చేసిందని ఆరోపణలున్నాయి. లంచాలు ఇవ్వడానికి నిరాకరించిన ప్రముఖ మద్యం బ్రాండ్‌లను పక్కన పెట్టారని కూడా ూ×ు తెలిపింది.తదర్యాప్తు అధికారులు చెప్పిన దాని ప్రకారం, ఆటోమేటిక్ కొనుగోలు వ్యవస్థను తీసివేసి, మాన్యువల్ అనుమతులకు మార్చారు. దీనివల్ల సరఫరా ఆర్డర్లలో అవకతవకలు జరిగాయని ఆరోపణలున్నాయి. నకిలీ డిస్టిలరీలను ఏర్పాటు చేసి, ఎక్కువ మొత్తంలో సరఫరా ఆర్డర్లు పొంది, నకిలీ లావాదేవీల ద్వారా నిధులను మళ్లించారని కూడా ఆరోపణలున్నాయి. ఈడీ ఆరోపణల ప్రకారం, అర్హత ప్రమాణాలను మార్చి, సరఫరాదారులను లంచాలు ఇవ్వాలని బలవంతం చేశారు. నకిలీ విక్రేతల చెల్లింపులు, అధిక ధరల బిల్లులు, నకిలీ కంపెనీల ద్వారా లంచాలు సేకరించి, ఎన్నికల కోసం, వ్యక్తిగత లాభాల కోసం విదేశాలకు తరలించారని ఈడీ ఆరోపించింది.ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మద్యం సరఫరాదారులకు చెల్లించిన మొత్తంలో కొంత భాగాన్ని, వస్తువులు, సేవల కోసం చెల్లింపుల మాటున వివిధ కంపెనీలకు మళ్లించారని ఈడీ ఆరోపిస్తోంది. ఇలాంటి అనేక నకిలీవి, అధిక



ధరలతో లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. కొన్ని సందర్భాల్లో, నగదు, బంగారం కొనుగోలు చేయడానికి ఈ నిధులను నగల వ్యాపారులకు మళ్లించి, ఆ తర్వాత వాటిని నిందితులకు అప్పగించారని కూడా దర్యాప్తు అధికారులు ఆరోపించారు.2019 నుండి 2024 మధ్యకాలంలో 16 మద్యం కంపెనీలు ూూదీజూ నుండి సరఫరా ఆర్డర్లు పొందడానికి లంచాలు చెల్లించాయని సిట్ దర్యప్తులో వెల్లడైంది. ఈ కాంట్రాక్టుల విలువ రూ.10,835 కోట్లుగా తేల్చింది. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన రూ.23,000 కోట్ల సరఫరా ఆర్డర్లలో ఇవి భాగం అని గుర్తించారు. లంచాల రూపంలో రూ.3,500 కోట్లకు పైగా నిధులు అనేక లావాదేవీల ద్వారా మళ్లించబడ్డాయని ూ×ు అంచనా వేసింది.

# ప్రయాణికులకు శుభవార్త.. విశాఖి నుంచి హైదరాబాద్‌కి ప్రత్యేక రైళ్లు..



అమరావతి : సంక్రాంతి పండుగ తర్వాత సొంతూళ్ల నుంచి తిరిగి వచ్చే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే విశాఖపట్నం, చర్లపల్లి మధ్య రెండు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. జనవరి 18, 19 తేదీల్లో నడిచే ఈ రైళ్లు ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా పలు స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లలో వివిధ రకాల బోగీలు అందుబాటులో ఉన్నాయి. కనుక ప్రయాణికులు టికెట్లు బుక్ చేసుకోవాలని సూచిస్తున్నారు.సంక్రాంతి పండుగకు పెద్ద ఎత్తున జనాలు సొంతూళ్లకు వెళ్లారు. దీంతో పట్టణాలు, నగరాలు చాలా వరకు ఖాళీ అయ్యాయి. కనుమతో పండుగ సందడి ముగిసింది. దీంతో సొంతూళ్లకు వెళ్లిన వారు ఇప్పుడు తిరుగు ప్రయాణాలు ప్రారంభించారు. ఫలితంగా మరోసారి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. ఇప్పటికే బస్సులు, రైళ్లు ప్రయాణికులతో నిండిపోయాయి. సొంత వాహనాల్లో వచ్చేవారితో రోడ్లు కూడా రద్దీగా మారాయి.ఈ క్రమంలో సంక్రాంతికి వెళ్లి తిరిగి వచ్చే ప్రయాణికుల కోసం దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల సౌకర్యార్థం మరో రెండు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఈ రైళ్లు విశాఖపట్నం - చర్లపల్లి (హైదరాబాద్) మధ్య నడుస్తాయి. పండుగ తర్వాత ప్రయాణించే వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.రద్దీని తగ్గించేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం - చర్లపల్లి ప్రత్యేక రైలు (నెం. 08517)ను ఏర్పాటు చేశారు. ఈ రైలు జనవరి 18న మధ్యాహ్నం 3:50 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి, మరుసటి రోజు (జనవరి 19న) ఉదయం 7:30 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది.చర్లపల్లి - విశాఖపట్నం ప్రత్యేక రైలు (నెం. 08518)ను ఏర్పాటు చేయగా.. ఈ రైలు జనవరి 19న ఉదయం 9:00 గంటలకు చర్లపల్లి నుండి బయలుదేరి, మరుసటి రోజు అర్ధరాత్రి 12:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.ఈ రెండు ప్రత్యేక రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, రాయనపాడు, ఖమ్మం, వరంగల్, కాజీపేట స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లలో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు అందుబాటులో ఉంటాయి.సంక్రాంతి తర్వాత విశాఖ - చర్లపల్లి మధ్య ప్రయాణించాలనుకునే వారు వెంటనే అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే ప్రకటించిన ఇతర ప్రత్యేక రైళ్లు కూడా ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రత్యేక రైళ్ల వల్ల ప్రయాణికుల రద్దీ కొంత తగ్గే అవకాశం ఉంది.

# ఆ కార్పొరేషన్‌కు ఇప్పుడే ఎన్నికలు ఉండవు: మంత్రి పొంగులేటి

హైదరాబాద్:తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హడావుడి మొదలైంది. గడువు ముగిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈనెల 18న సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాలో రూ.362 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు.తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హడావుడి మ్నెదలైంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక కామెంట్స్ చేశారు. రాష్ట్రంలో పాలకవర్గాల గడువు ముగిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తామని ఆయన తేల్చిచెప్పారు. ఖమ్మం వంటి కార్పొరేషన్లకు ఇంకా గడువు ఉన్నందున.. అక్కడ ఇప్పుడే ఎన్నికలు ఉండవని స్పష్టం చేశారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ముఖ్యంగా పాలేరు నియోజకవర్గంలో రూ.362 కోట్ల వ్యయంతో చేపట్టనున్న భారీ అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి మద్దులపల్లిలో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి పొంగులేటి స్వయంగా అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలోని 9 ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల ప్రచారం, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్షించే కార్యక్రమంలో భాగంగానే సీఎం ఈ జిల్లా పర్యటనకు వస్తున్నట్లు మంత్రి వివరించారు.ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పలు కీలక ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్నాయి. మద్దులపల్లిలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాల, వ్యవసాయ మార్కెట్‌లను సీఎం ప్రారంభించనున్నారు. మున్నేరు వాగు - పాలేరు జలాశయం లింక్ కెనాల్ పనులు, కూసుమంచిలో 100 పడకల ఆసుపత్రి భవనం, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల భవన సముదాయానికి ముఖ్యమంత్రి పునాది రాయి వేయనున్నారు. వీటితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 6 పురపాలికలు, కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో వార్డు స్థాయి కార్యకర్తలతో సీఎం ముఖాముఖి నిర్వహించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.

# ఎన్నో ఏళ్లుగా విన్నపం.. ఎట్టకేలకు ఆ జిల్లాలో కొత్తగా రెండు పోలీసు స్టేషన్లు..

అమరావతి : విజయనగరం జిల్లాలో రెండు పోలీసు స్టేషన్లను ప్రారంభించబోతున్నారు. జిల్లాలో జనాభా పెరుగుదల, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నేపథ్యంలో ఈ 2 కొత్త పోలీస్ స్టేషన్లు త్వరలో ప్రారంభం కానున్నాయి. నెలఖరులోగా కార్యకలాపాలు మొదలయ్యేలా పోలీస్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. విజయనగరంలో ఏళ్ల నాటి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రతిపాదనకు ఆమోదం లభించగా, భోగాపురంలో విమానాశ్రయం కోసం ప్రత్యేకంగా మరో స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇవి శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించనున్నాయి. విజయనగరం జిల్లాలో త్వరలోనే కొత్తగా రెండు పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. జనవరి నెలఖరులోగా ఈ రెండు పోలీస్ స్టేషన్ల కార్యకలాపాలు మొదలవుతాయని అధికారులు తెలిపారు. ఈ మేరకు పోలీస్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది.




విజయనగరంలో పెరుగుతున్న జనాభాకు మెరుగైన సేవలు అందించేందుకు గాను అధికారులు ఈ రెండు పోలీస్ స్టేషన్లను ప్రారంభించబో తున్నారు. వీటిలో ఎన్నో ఏళ్ల నాటి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు కూడా ఉంది.అలాగే, భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉండటం వల్ల.. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని.. ప్రత్యేకంగా మరో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ రెండు స్టేషన్లు ప్రజలకు మరింత చేరువగా ఉండి, శాంతిభద్రతలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు తెలిపారు. విజయనగరంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాలుగా ఎన్నోసార్లు ప్రతిపాదించారు. వీటికి తాజాగా ఆమోదం లభించింది.విజయనగరంలో జనాభా విపరీతంగా పెరిగిపోవడంతో, ప్రస్తుతం ఉన్న రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు సేవలు అందించడం కష్టమవుతోందని గుర్తించారు. ఈ నేపథ్యంలో, కేఎల్ పురం, కణపాక ప్రాంతాల్లో కొత్త స్టేషన్ ఏర్పాటుకు స్థల సేకరణ జరుగుతోంది. నెలఖరులోగా తాత్కాలిక భవనంలో ఈ స్టేషన్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో, అక్కడ ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న భోగాపురం పోలీస్ స్టేషన్‌తో పాటు, విమానాశ్రయం పరిధిలో ప్రోటోకాల్, ట్రాఫిక్ నియంత్రణ వంటి ప్రత్యేక అవసరాల కోసం ఈ కొత్త పోలీస్ స్టేషన్ మంజూరైంది. భోగాపురం విమానాశ్రయం పనులు చివరి దశకు చేరుకున్నాయి. తాజాగా నిర్వహించిన ట్రయల్ రన్ కూడా విజయవంతమైంది.జూలై నుంచి భోగాపురం విమానాశ్రయం సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని.. భోగాపురం విమానాశ్రయంలో విమానాల రాకపోకలు ప్రారంభం కాకముందే, స్టేషన్ ఏర్పాటు, అధికారుల నియామకంపై పోలీస్ శాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఈ రెండు పోలీస్ స్టేషన్ల ఏర్పాటు జరుగుతోందని అధికారులు అంటున్నారు.

# కష్టకాలంలో ట్రెండ్ మార్చేసిన టెక్ మహీంద్రా.. టీసీఎస్, ఇన్ఫీ, విప్రో పూర్తిగా నిరాశపర్చినా..!

హైదరాబాద్: భారతదేశంలోని ఐదో అతిపెద్ద ఐటీ కంపెనీ టెక్ మహీంద్రా క్యూ3 ఫలితాల్ని ప్రకటించింది. దేశంలోని మిగతా టాప్- 5 కంపెనీల లాభం తగ్గగా.. ఈ కంపెనీ నికర లాభం 14 శాతానికిపైగా పెరగడం విశేషం. ఆదాయం కూడా 8 శాతం పెరిగింది. దీంతో శుక్రవారం రోజు ఫలితాలకు ముందు షేరు కూడా భారీగా దూసుకెళ్లింది. పూర్తి వివరాల్ని చూద్దాం. దేశంలో కార్పొరేట్ కంపెనీల ఫలితాల సీజన్ నడుస్తోందని చెప్పొచ్చు. ముందుగా భారత అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఫలితాల్ని ప్రకటించింది. ఆ తర్వాత వరుసగా హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, విప్రో కూడా ఫలితాల్ని ప్రకటించాయి. చివరగా ఐదో అతిపెద్ద ఐటీ సంస్థ టెక్ మహీంద్రా కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికం ఫలితాల్ని శుక్రవారం రోజు (జనవరి 16) ప్రకటించింది. ఇక్కడ ఇతర టాప్ కంపెనీల కంటే మెరుగైన ఫలితాల్ని ప్రకటించడం విశేషం. టీసీఎస్, ఇన్ఫీ, హెచ్‌సీఎల్ టెక్, విప్రో అన్నింటి నికర లాభం తగ్గింది. కానీ టెక్ మహీంద్రా లాభాలు మాత్రం అంతకుముందుతో పోలిస్తే పెరిగాయి. దీంతో ఈసారి ఇది ట్రెండ్ మార్చేసిందని చెప్పొచ్చు.సమీక్షా త్రైమాసికంలో టెక్ మహీంద్రా నికర లాభం రూ. 1122 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో నికర లాభం రూ. 983.20 కోట్లుగా ఉండగా.. ఈసారి 14.11 శాతం పెరిగింది. ఇక సంస్థ కార్యకలాపాల ఆదాయం కూడా రూ. 13,286 కోట్ల నుంచి 8.3 శాతం పెరిగి ఇప్పుడు రూ. 14,393 కోట్లకు చేరుకుంది.ఇక జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో నికర లాభం రూ. 1194 కోట్లుగా ఉండగా.. ఆదాయం రూ. 13,994 కోట్లుగా ఉంది. ఇక్కడ లాభం రెండో త్రైమాసికంతో పోలిస్తే మూడో త్రైమాసికంలో స్వల్పంగా తగ్గింది. ఆదాయం మాత్రం ఇక్కడ కూడా పెరిగింది. కొత్త కార్మిక చట్టాల అమలుకు అనుగుణంగా మూడో త్రైమాసికంలో అదనంగా 30 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ. 270 కోట్ల వరకు) కేటాయించినట్లు టెక్ మహీంద్రా పేర్కొంది. ఇంకా సమీక్షా త్రైమాసికంలో టెక్ మహీంద్రా 1.096 బిలియన్ డాలర్ల విలువైన కొత్త ఆర్డర్లు దక్కించుకున్నట్లు పేర్కొంది.టెక్ మహీంద్రా ఒక్కటే క్యూ3లో లాభాల్ని పెంచుకుంది. మిగతా కంపెనీల విషయానికి వస్తే టీసీఎస్ నికర లాభం 13.9 శాతం తగ్గి రూ. 10,657 కోట్లుగా ఉంది. ఇన్ఫోసిస్ నికర లాభం




2.2 శాతం తగ్గి రూ. 6,654 కోట్లుగా ఉంది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభం కూడా 11.2 శాతం తగ్గి రూ. 4076 కోట్లుగా నమోదు చేసింది. విప్రో లాభం 7 శాతం తగ్గి రూ. 3,119 కోట్లుగా వచ్చింది. ఇక ఫలితాలకు ముందు శుక్రవారం రోజు టెక్ మహీంద్రా షేరు దూసుకెళ్లింది. ఏకంగా 5.26 శాతం పెరిగి రూ. 1672 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో రూ. 1680.70 వద్ద గరిష్ఠాన్ని నమోదు చేసింది.

# నిరుద్యోగులకు సూపర్ న్యూస్.. సర్కారు కొలువులకు ఉచిత శిక్షణ, వసతి కూడా ఫ్రీ..!

హైదరాబాద్:ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగులకు శుభవార్త. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణకు నోటిఫికేషన్ విడుదలైంది. 100 మందికి ఐదు నెలల పాటు ఫౌండేషన్ కోర్సుతో పాటు భోజనం, వసతి కల్పిస్తారు. ==దీ, బ్యాంకింగ్, ూూజ పరీక్షలకు సిద్ధం చేస్తారు. ఫిబ్రవరి 8న ప్రవేశ పరీక్ష ఉంటుంది. ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. రెండేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. వరంగల్ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులతో కలిసి ఈ ఉచిత కోచింగ్ వివరాలను వెల్లడించారు. ఈ అవకాశం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అర్హులైన అభ్యర్థులందరికీ ఒక గొప్ప వరమని చెప్పవచ్చు.2025-26 విద్యా సంవత్సరానికి గాను మొత్తం 100 మంది అభ్యర్థులను



ఎంపిక చేసి, వారికి ఐదు నెలల పాటు 'ఫౌండేషన్ కోర్సు అందిస్తారు. కేవలం శిక్షణ మాత్రమే కాకుండా, ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలను ప్రభుత్వం కల్పించనుంది. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులను స్టేట్ లెవల్ పోటీ పరీక్షలతో పాటు, నేషనల్ లెవల్‌లో నిర్వహించే ఆర్‌ఆర్‌బీ , బ్యాంకింగ్, మరియు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పరీక్షలకు సిద్ధం చేస్తారు.సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ సీట్లను కేటాయించారు. ఎస్సీ అభ్యర్థులకు: 75%, ఎస్టీ అభ్యర్థులకు: 10%, బీసీ అభ్యర్థులకు: 15%, మొత్తం సీట్లలో మహిళలకు 33 శాతం, దివ్యాంగులకు 5 శాతం అంతర్గత రిజర్వేషన్లు వర్తిస్తాయి.ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 30 వరకు tsstudycircle.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు సమయంలో పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల మెమోలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మరియు ఆధార్ కార్డు వంటి పత్రాలను సిద్ధం చేసుకోవాలి. మరిన్ని వివరాల కోసం 040-23546552 లేదా 95428 34507 నంబర్లను సంప్రదించవచ్చు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ప్రభుత్వ ఉద్యోగ కలను సాకారం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# విజయవాడ హైవేపై ట్రాఫిక్ ఆంక్షలు..!



అమరావతి : సంక్రాంతి తర్వాత సొంతూళ్ల నుంచి తిరుగు ప్రయాణమయ్యే వారి కోసం తెలంగాణ పోలీస్, రవాణా శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. విజయవాడ-హైదరాబాద్ హైవేపై ట్రాఫిక్ కష్టాలు లేకుండా.. డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షిస్తూ, ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నారు. టోల్ ప్లాజాల వద్ద కిలోమీటర్ల కొద్దీ ఆగకుండా, ఫాస్టాగ్ వాడమని, గూగుల్ మ్యాప్స్ ఫాలో అవ్వమని సూచనలు జారీ చేశారు.సంక్రాంతి సంబరాలు ముగించుకుని తిరుగు ప్రయాణమయ్యే ప్రజల సౌకర్యార్థం తెలంగాణ పోలీస్, రవాణా శాఖ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఏపీ నుంచి హైదరాబాద్‌కు వచ్చే వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా విజయవాడ - హైదరాబాద్ (చీఎ-65) జాతీయ రహదారిపై ట్రాఫిక్ చిక్కులు తలెత్తకుండా భారీగా వాహనాల మళ్లింపు చేపట్టింది. ప్రస్తుతం జాతీయ రహదారిపై జరుగుతున్న విస్తరణ పనుల కారణంగా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.ప్రతి ఏటా పండగ తర్వాత చిట్యాల, పెద్దకాపర్తి, కొర్లపహాడ్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడం సాధారణంగా మారుతోంది. ఈసారి అటువంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు ఉన్నతాధికారులు డ్రోన్ కెమెరాలు, సీసీ టీవీల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. ఎక్కడైనా వాహనాల వేగం తగ్గినా లేదా ప్రమాదాలు జరిగినా వెంటనే స్పందించేలా క్షేత్రస్థాయిలో అదనపు బలగాలను మోహరించారు. రద్దీని తగ్గించేందుకు పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించారు.పండగ రద్దీ సమయంలో ప్రయాణికులు గూగుల్ మ్యాప్స్ లేదా స్థానిక పోలీసుల సూచనలను పాటించాలని అధికారులు కోరుతున్నారు. రహదారి విస్తరణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో వేగ పరిమితిని పాటించాలని, వీలైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడం ద్వారా సమయం ఆదా అవుతుందని సూచించారు. టోల్‌ప్లాజాల వద్ద ఫాస్టాగ్ పనిచేసేలా చూసుకోవడం వల్ల వేచి ఉండే సమయం తగ్గుతుందని రవాణా శాఖ తెలిపింది.

# 27 ఏళ్ల క్రితం జాతరలో తప్పిపోయిన కొడుకు..

## మరో కుమారుడి మరణంతో సొంత గూటికి..!



అమరావతి :27 ఏళ్ల క్రితం జాతరలో తప్పిపోయిన బాలుడు.. అనుకోని సంఘటనతో తిరిగి తన కన్నవారి చెంతకు చేరాడు. ఒక కొడుకు ప్రమాదంలో చనిపోయాడని తల్లిదండ్రులు బాధపడుతుండగా.. ఆ ప్రమాదం జరిగిన తండాలోనే పెరిగిన యువకుడే తమ తప్పిపోయిన బిడ్డ అని తెలుసుకున్నారు. సంక్రాంతి పండుగ వేళ ఆనందంతో కుటుంబం ఒక్కటైంది.సినిమా డ్రామాను తలపించే ఒక ఉదంతం మెదక్ జిల్లాలో వెలుగుచూసింది. 27 ఏళ్ల క్రితం ఒక జాతరలో తప్పిపోయిన బాలుడు.. విధి ఆడిన వింత నాటకంలో తిరిగి తన కన్నవారి చెంతకు చేరాడు. మెదక్ జిల్లా రేగోడ్ మండలం పెద్దతండాలో చోటుచేసుకున్న ఈ భావోద్వేగపూరిత సంఘటన స్థానికులను కన్నీరు పెట్టించింది. సంక్రాంతి పండుగ వేళ ఇంటికి చేరిన కొడుకును చూసి ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.వివరాల్లోకి వెళితే.. పెద్దతండాకు చెందిన రూప్‌సింగ్, దేవీబాయి దంపతులకు ఐదుగురు కుమారులు. సుమారు 27 ఏళ్ల క్రితం తమ మూడేళ్ల కుమారుడు రవీందర్‌ను తీసుకుని వారు అల్లాదుర్గం బేతాళస్వామి జాతరకు వెళ్లారు. భక్తుల రద్దీలో ఆ పసివాడు తల్లిదండ్రుల చేయి జారి తప్పిపోయాడు. కన్నవారు గాలించని చోటు లేదు, మొక్కని దేవుడు లేడు. కానీ ఫలితం లేకపోవడంతో తమ కొడుకు ఇక తిరిగిరాడని వారు కుమిలిపోయారు. మరోవైపు తప్పిపోయిన రవీందర్‌ను నాగల్‌గిద్ద మండలం దామరగిద్ద తండాకు చెందిన శ్యామ్‌నాయక్, చాందీబాయి దంపతులు చేరదీశారు. అనాథ అనుకుని అతనికి ప్రేమను పంచి, తమ సొంత బిడ్డలాగే పెంచి పెద్ద చేశారు.ఈ కథలో ఊహించని మలుపు మూడేళ్ల క్రితం చోటుచేసుకుంది. రూప్‌సింగ్ మరో కుమారుడు గణేశ్ ఒక ట్రాక్టర్ ప్రమాదంలో మరణించాడు. ఆ ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ రవీందర్ పెరుగుతున్న దామరగిద్ద తండాకు చెందినది. ఈ ప్రమాదంపై సెటిల్మెంట్ కోసం రూప్‌సింగ్ కుటుంబ సభ్యులు తరచూ ఆ తండాకు వెళ్లాల్సి వచ్చేది. ఇటీవల ఒక చర్చా సమయంలో రూప్‌సింగ్ తన కడుపుకోతను గ్రామస్తుల ముందు వెళ్లగక్కాడు. 'ఒక కొడుకు చిన్నప్పుడే పోయాడు, రవీందర్ జాతరలో తప్పిపోయాడు, ఇప్పుడు గణేశ్ కూడా దూరం అయ్యాడు' అంటూ కన్నీరు పెట్టుకున్నాడు.రూప్‌సింగ్ చెప్పిన ఆనవాళ్లు విన్న దామరగిద్ద గ్రామస్తులకు వెంటనే రవీందర్ గుర్తుకు వచ్చాడు. అతని తల్లిదండ్రులు ఎవరన్నది అప్పటివరకు ఎవరికీ తెలియదు. వెంటనే రవీందర్‌ను పిలిపించి.. చిన్నప్పుడు అతని శరీరంపై ఉన్న పుట్టుమచ్చలను రూప్‌సింగ్ దంపతులు గుర్తించిన ఆనవాళ్లతో సరిపోల్చారు. అవి సరిగ్గా సరిపోవడంతో.. తాము వెతుకుతున్న బిడ్డ రవీందరేనని వారు నిర్ధారించుకున్నారు. 27 ఏళ్ల తర్వాత తన అసలు తల్లిదండ్రులు ఎవరో తెలుసుకున్న రవీందర్.. సంక్రాంతి పర్వదినం సందర్భంగా తన భార్యాపిల్లలతో కలిసి పెద్దతండాకు చేరుకున్నాడు. కాలం తమ మధ్య దూరం పెంచినా.. రక్తసంబంధం మళ్లీ వారిని ఒకటి చేసింది.

# సంక్రాంతి పండుగకు అమలాపురానికి స్పెషల్ గెస్ట్.. కళ్లన్నీ అక్కడే..

అమరావతి :సంక్రాంతి పండుగకు అమలాపురానికి విశిష్ట అతిథి వచ్చింది. అమలాపురంలో సైబర్ ట్రక్ సందడి చేసింది. ప్రముఖ వ్యాపారవేత్త ఆదిత్య రామ్ టెస్లా సైబర్ ట్రక్‌లో అమలాపురానికి వచ్చారు. అమలాపురం అల్లుడైన ఆదిత్య రామ్ సంక్రాంతి పండుగ కోసం ప్రతి సంవత్సరం ఇక్కడకు వస్తుంటారు. ఈ క్రమంలోనే ఈసారి కూడా టెస్లా సైబర్ ట్రక్‌లో వచ్చి సందడి చేశారు.సంక్రాంతి పండుగ నేపథ్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి ప్రత్యేక అతిథి వచ్చింది. అమలాపురం టెస్లా సైబర్ ట్రక్ సందడి చేసింది. సంక్రాంతి పండుగ సందర్భంగా.. ఈ అరుదైన ఎలక్ట్రిక్ వాహనం పట్టణ వీధుల్లో కనిపించడంతో అమలాపురం వాసులు ఆశ్చర్యపోయారు. దీనిని చూసేందుకు భారీగా తరలివచ్చారు.చెన్నైకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆదిత్య రామ్ గ్రూప్ ఛైర్మన్ ఆదిత్య రామ్ ఈ వాహనాన్ని అమలాపురానికి తీసుకొచ్చారు. "అమలాపురం అల్లుడు"గా ఆదిత్య రామ్‌కు పేరు. ప్రతి ఏటా సంక్రాంతి పండుగకు తన అత్తవారింటికి రావడం ఆనవాయతీ. గతేడాది రోల్స్ రాయిస్ కారులో వచ్చిన ఆదిత్యరామ్., ఈసారి సైబర్ ట్రక్‌లో వచ్చారు.టెస్లా కంపెనీ సైబర్ ట్రక్‌ను మనదేశంలో అధికారికంగా విక్రయించడం లేదు. దేశంలో కేవలం టెస్లా 'మోడల్ వై కారు అమ్మకాలు మాత్రమే జరుగుతున్నాయి. దీంతో ఆదిత్య రామ్ ఈ వాహనాన్ని ప్రైవేటుగా దిగుమతి చేసుకున్నట్లు తెలుస్తోంది. దిగుమతి సుంకాలు, పన్నులు అన్నీ కలిపి టెస్లా సైబర్ ట్రక్ విలువ రూ.1.5 కోట్ల నుంచి రూ.2 కోట్ల వరకు ఉండొచ్చని అంచనా. అత్యాధునిక డిజైన్‌తో ఉన్న ఈ కారును చూసిన జనం సెల్ఫీలు, వీడియోలు తీసుకునేందుకు పోటీపడ్డారు. దీంతో ఈ వాహనానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అమలాపురం వీధులన్నీ సంక్రాంతి సందడితో పాటు సైబర్ ట్రక్ కారు హడావుడితో నిండిపోయాయి.కోనసీమ, ఇక్కడి కొబ్బరితోటలు.. ఈ వాతావరణం అంటే తనకు చాలా ఇష్టమని ఆదిత్య రామ్ అన్నారు. ఇలాంటి వాతావరణం ఉండటం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. ప్రపంచంలో మరెక్కడా.. ఇలాంటి ఆహ్లాదకర వాతావరణం ఉండదని అన్నారు. కోనసీమ జిల్లా



వాసైన ఆదిత్యరామ్ తమిళనాడు రాజధాని చెన్నైలో స్థిరపడ్డారు. ఏటా సంక్రాంతి సంబరాలను చూసేందుకు కోనసీమకు వస్తుంటారు. మరోవైపు సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఎక్కడెక్కడో స్థిరపడినవారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తుంటారు. ముఖ్యంగా కోస్తా ప్రాంతానికి చెందిన అల్లుళ్లను ఇక్కడి అత్తింటివారు పండగకు ఆహ్వానిస్తుంటారు. ప్రత్యేక పిండి వంటలు, అతిథి మర్యాదలతో గౌరవిస్తుంటారు.

# వైఎస్ రాజారెడ్డి మంచి ఇంగ్లీష్ మాట్లాడుతారు.. పీవీ సునీల్ కుమార్ ఇంట్రస్టింగ్ వ్యాఖ్యలు..

అమరావతి : ఐపీఎస్ పీవీ సునీల్ కుమార్ వైఎస్ రాజారెడ్డి గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఓ యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన పీవీ సునీల్ కుమార్ రాజారెడ్డి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైఎస్ రాజారెడ్డి చాలా బాగా ఇంగ్లీష్ మాట్లాడుతారని అన్నారు. అలాగే ఆయన వద్ద తప్పును తప్పని చెప్పే మంచి నీతి ఉందన్నారు. అప్పట్లో జరిగిన పలు విషయాలను ఈ సందర్భంగా పీవీ సునీల్ కుమార్ పంచుకున్నారు.సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ పీవీ సునీల్ కుమార్.. గత కొన్నేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు. రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో పీవీ సునీల్ కుమార్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అలాగే రఘురామ, పీవీ సునీల్ కుమార్ మధ్య ఇప్పటికీ వాదోపవాదాలు జరుగుతూనే ఉన్నాయి. అయితే ఓ యూట్యూబ్ ఛానెల్?అబశ్రీశ్రీకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పీవీ సునీల్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు మొదట పోస్టింగ్ వచ్చిన పులివెందుల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాత.. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాన్న వైఎస్ రాజారెడ్డి గురించి పీవీ సునీల్ కుమార్ ఆసక్తికర విషయాలు వెల్లడించారు.తనకు ఏఎస్పీగా కడప జిల్లా



పులివెందులలో తొలిసారిగా పోస్టింగ్ వచ్చినట్లు పీవీ సునీల్ కుమార్ తెలిపారు. ఏదో సాధించాలనే ఉద్దేశంతో తాను పోలీస్ వృత్తిలోకి రాలేదని.. ఉద్యోగం చేయడానికి వచ్చానన్నారు. చిన్నప్పటి నుంచి హత్యలు అంటే తెలియదని.. సడన్‌గా కడపకు వచ్చేసరికి ఇంత చిన్న కారణాలకు కూడా చంపేసుకుంటారా అని అనిపించిందన్నారు. పులివెందుల ప్రాంతంలో వైఎస్ కుటుంబం చాలా పవర్ ఫుల్‌గా ఉండేదన్న పీవీ సునీల్ కుమార్.. ప్రజల పంచాయతీలను కూడా వారే తీర్చేసేవారన్నారు.అయితే ఉమేష్ చంద్ర గారు తనను పులివెందులకు తీసుకెళ్లారని.. అక్కడ ఎలా ఉంటుందో తనకు తెలియదని అన్నారు. ఉమేష్ చంద్ర టీమ్ కావటంతో.. తనను యాంటీ వైఎస్ కుటుంబంగా చూసేవారని అన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా తన గురించి మాట్లాడారని అన్నారు. పులివెందులలో రెండేళ్లు పనిచేశానని.. పంచాయతీ ఎన్నికలను ఒక్క బైపోల్ కూడా లేకుండా నిర్వహించామన్నారు. ఉమేష్ చంద్ర, తాను ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ జీవితంలో ఇబ్బంది పడ్డారని అన్నారు.ఈ క్రమంలోనే వైఎస్ రాజారెడ్డి గురించి పీవీ సునీల్ కుమార్ ఇంట్రస్టింగ్ వ్యాఖ్యలు చేశారు. వైఎస్ రాజారెడ్డి మంచి ఇంగ్లీష్ మాట్లాడుతారని పీవీ సునీల్ కుమార్ అన్నారు. రెండు మూడుసార్లు ఆయనను కలిశానని.. బాగా మాట్లాడుతారని అన్నారు. చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే.. రాజారెడ్డి వద్ద తప్పు చేస్తే తప్పని చెప్పే నీతి ఉందన్నారు. ఓసారి పేకాడుతూ వారి మనుషులు దొరికారని.. ఆ తర్వాత వారంతా వెళ్లి ఆయన వద్ద చెప్తే.. పేకాడితే అరెస్ట్ చేయక ముద్దుపెట్టుకుంటారా అని అన్నారని గుర్తు చేసుకున్నారు.

# కోడితో కోటీశ్వరుడైపోయాడు.. కృష్ణా జిల్లాలోనే టాప్..



అమరావతి :సంక్రాంతి పండగకు ఏపీలో కోడి ఓ రేంజులో కేకపెట్టింది. పలుచోట్ల జోరుగా కోడిపందేలు జరిగాయి. ఈ క్రమంలోనే కృష్ణా జిల్లాలో సోమవారం కోటి రూపాయల కోడిపందెం జరిగింది. గన్నవరం మండలం కేసరపల్లిలో జరిగిన ఈ పందెంలో హైదరాబాద్‌కు చెందిన అమర్ అనే వ్యక్తి కోటి రూపాయలు గెలుచుకున్నాడు. అతని పుంజు విజయం సాధించటంతో.. దాంతో ఫోటోలు దిగేందుకు స్థానికులు ఆసక్తి చూపించారు.ఏపీలో సంక్రాంతి పండగ సంబరాలు మూడో రోజూ కొనసాగాయి. ముఖ్యంగా గోదారి జిల్లాల్లో సంక్రాంతి సందడి ఏ మాత్రం తగ్గలేదు. కనుమ పండుగ నాడు మహిళలు ముగ్గుల పోటీలు, మగవారు కోడిపందేలతో బిజీబిజీగా గడిపారు. ఈ క్రమంలోనే కృష్ణా జిల్లాలో శుక్రవారం జరిగిన ఓ కోడిపందేం టాక్ ఆఫ్ ద టౌన్‌గా నిలిచింది. గన్నవరం మండలం కేసరపల్లిలో కోటి రూపాయల కోడిపందెం జరిగింది. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కోడిపందేల శిబిరంలో శుక్రవారం రోజు సాయంత్రం ఈ కోడిపందెం జరిగింది.హైదరాబాద్‌కు చెందిన అమర్ అనే వ్యక్తికి, మరో సిండికేట్ బృందానికి మధ్యన ఈ కోడిపందెం నిర్వహించారు.ఈ కోటి రూపాయల కోడిపందెంలో అమర్‌కు చెందిన సేతువ అనే కోడిపుంజు విజయం సాధించింది.మరోవైపు కృష్ణా జిల్లాలో ఇదే అత్యధిక కోడిపందెం అని పందెం రాయుళ్లు చెప్తున్నారు.

**బరుల వద్ద దోపిడీ**

మరోవైపు సంక్రాంతి వేడుకల పేరుతో ఏర్పాటు చేసిన బరుల వద్ద పార్కింగ్ పేరుతో దోపిడీ జరుగుతోందనే విమర్శలు వస్తున్నాయి. పార్కింగ్ ఫీజుల పేరుతో బైకులకు రూ.50, కారుకు రూ.100 వసూలు చేస్తున్నారు. బరుల చుట్టూ పొలాలను కాస్త చదును చేసి పార్కింగ్ ప్లేసులుగా ఉపయోగిస్తున్నారు. విజయవాడ శివారు ప్రాంతాలలో ఇలాంటి ఏర్పాట్లు చేశారు. వీటిలో బైకులు, కార్లను నిలిపేందుకు ఉపయోగిస్తున్నారు. గంటకు ఇంత లెక్కన టోకెన్లు ముద్రించి మరీ పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నారు. కనీసం 500 నుంచి వేల సంఖ్యలో ఇక్కడ వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు, దీంతో పార్కింగ్ ఫీజుల పేరుతో మూడు గంటలకు కనీసం లక్ష సంపాదిస్తున్నట్లు అంచనా.

**ఏరులై పారుతున్న మద్యం..**

సంక్రాంతికి ఏర్పాటు చేసిన బరుల వద్ద మద్యం ఏరులై పారుతోంది. ఏకంగా బరుల వద్దే అమ్మకాలు జరుగుతున్నాయి. ఎంఆర్పీ ధరలను డబుల్ చేసి లిక్కర్ విక్రయాలు జరుగుతున్నా యి. అలాగే బరుల వద్దే మాంసం దుకాణాలను, బిర్యానీ సెంటర్లను కూడా ఏర్పాటు చేశారు. మొత్తం కోడిపందేల పుణ్యమా అని బరుల వద్ద మద్యం, మాంసం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

# రూ.202 కోట్లతో మరో లక్ష ఎకరాల్లో ఆ పంట సాగు.. ఎకరాకు రూ.55 వేల ఆదాయం

అమరావతి : పాడేరు ఏజెన్సీలో కాఫీ సాగును రానున్న ఐదేళ్లలో లక్ష ఎకరాలకు విస్తరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపిన ఈ ప్రతిపాదనతో, 2031 నాటికి రాష్ట్రాన్ని దేశంలో కాఫీ సాగులో రెండో స్థానంలో నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. షేడ్ ప్లాంటేషన్ విధానంలో సాగును ప్రోత్సహిస్తూ, రైతులకు ఉచిత మొక్కలు, శిక్షణ అందిస్తారు. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం రూ.202 కోట్లను కేటాయించింది.పాడేరు ఏజెన్సీలో కాఫీ సాగు ప్రతి ఏటా విస్తరిస్తోంది. ఇక్కడ సాగు చేసే కాఫీకి మంచి డిమాండ్ కూడా వస్తుండటంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రానున్న ఐదేళ్లలో పాడేరు ఏజెన్సీలో కాఫీ సాగును మరో లక్ష ఎకరాలకు విస్తరించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. ప్రస్తుతం పాడేరు ఐటీడీఏ పరిధిలోని చింతపల్లి, అరకు వ్యాలీ, పాడేరు ప్రాంతాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్నారు. రానున్న ఐదేళ్లలో భారీ సంఖ్యలో రైతుల్ని కాఫీ సాగు కోసం ప్రోత్సహించి మరో లక్ష ఎకరాల్లో ఈ పంటను విస్తరించనున్నారు.ఇది కాకుండా కాఫీ పంట పునరుద్ధరణ కింద 75 వేల ఎకరాల్లో సాగును చేపట్టనున్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 202 కోట్లు. కాఫీ సాగులో ప్రస్తుతం దేశంలో కర్ణాటక, కేరళ తర్వాత ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉంది. 2031 నాటికి సాగును విస్తరింపజేసి, తద్వారా




రాష్ట్రాన్ని రెండో స్థానంలో నిలపాలన్నది ప్రభుత్వ లక్ష్యం.కొత్తగా లక్ష ఎకరాల్లో కాఫీ సాగు విస్తరించడానికి ప్రభుత్వం సిద్ధమైన తరుణంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. మొత్తం లక్ష ఎకరాల సాగులో.. 60 వేల ఎకరాల్లో షేడ్ ప్లాంటేషన్ విధానంలో కాఫీ సాగు చేయనున్నారు. మిగిలిన 40 వేల ఎకరాల్లో కూడా ఇదే పద్ధతిలో కాఫీ సాగుపై రైతులకు శిక్షణ ఇస్తారు. కారణం కాఫీ పంటకు సూర్యరశ్మి నేరుగా తాకకూడదు, నీడలోనే సాగు చేయాలి. అందుకే ఈ షేడ్ ప్లాంటేషన్ విధానాన్ని ఎంచుకున్నారు.దీంతో పాటు పాడేరు ఏజెన్సీ పరిధిలో రానున్న ఐదేళ్లలో 75 వేల ఎకరాల్లో కాఫీ పంటను పునరుద్ధరించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉత్పత్తి తగ్గి ఆదాయం పడిపోయిన రైతుల పొలాల్లో ఈ పునరుద్ధరణ చర్యలు చేపడతారు. ఏటా 15 వేల ఎకరాల్లో పునరుద్ధరణ చేపట్టాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది.కాఫీ సాగు చేయాలనుకునే రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఎకరాకు 1000 కాఫీ మొక్కలను ఉచితంగా అందిస్తుంది. ఒక రైతు గరిష్ఠంగా 5 ఎకరాల వరకు కాఫీ సాగు చేసుకోవచ్చు. మొక్కలు నాటిన ఏడేళ్లకు కాఫీ ఉత్పత్తి మొదలవుతుంది. ఆ తర్వాత ఎకరాకు రూ. 25 వేల వరకు ఆదాయం వస్తుందని అంచనా. ఈ ఆదాయం 40-50 ఏళ్ల పాటు స్థిరంగా ఉంటుంది. కాఫీతో పాటు అంతర పంటలను కూడా సాగు చేయవచ్చు.మిరియాల సాగును ప్రోత్సహించేందుకు ఎకరాకు 100-200 మిరియాల మొక్కలను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది. మిరియాల ఉత్పత్తి కూడా ఏడేళ్లకు మొదలవుతుంది. అప్పుడు ఎకరాకు రూ. 30 వేల వరకు ఆదాయం వస్తుంది. ఏపుగా పెరిగిన సిల్వర్ ఓక్ చెట్ల నీడలో మిరియాలను అంతర పంటగా సాగు చేయవచ్చు.కాఫీ రైతులకు మరింత మద్దతిచ్చేందుకు జీకే వీధి, జి. మడుగులలో రూ. 7 కోట్ల వ్యయంతో 2 ఎకో కాఫీ పల్పింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారు. రైతులకు అల్యూమినియం నిచ్చెనలు, బేబీ పల్పర్స్, టార్పాలిన్లు వంటివి అందిస్తారు. అంతేకాకుండా, గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఆధ్వర్యంలో మాకవరపాలెంలో ఒక కాఫీ ప్రాసెసింగ్ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు.

# Shocking: Indian Lady Killed 2 Children In US!



The kind of bonding that is usually seen between a mother and her children is some of the most beautiful creations in the nature. But in the case of an Indian lady who has been residing in the United States, the exact opposite appears to be the case.Let us have a look at this shocking story, where an Indian lady ended up killing two of her own children, then United States.A 35-year-old Indian-origin woman named Priyatharshini Natarajan has been arrested and charged with the murder of her two young children in Hillsborough, New Jersey, authorities confirmed.The accused, identified as Priyatharsini Natarajan, allegedly caused the deaths of her sons, aged 5 and 7, on Tuesday.According to Somerset County Prosecutor John McDonald, the children's father made an emergency 911 call around 6:45 pm after returning home from work and finding both children unconscious.He told authorities that “his wife did something to them.” Police officers arriving at the residence found the father and Natarajan at the scene and later discovered the two children deceased inside a bedroom.This horrifying incident has left the locals and community members in a state of deep shock, and the police investigation is currently underway.

# What's Happening? Pakistani Drones In India?



It is already known that Pakistan has been provoking India through non-stop attacks at different degrees. Pakistan has now reportedly, crossed the line again by sending their drones across Indian territory.Tensions between India and Pakistan have sharply escalated following reports of drones and unidentified flying objects being spotted near key roads and sensitive installations in several parts of northern India.Security agencies moved swiftly, tightening surveillance along highways, border villages and strategic locations after intelligence inputs suggested possible cross border provocation. Temporary restrictions were imposed on certain road stretches as a precautionary measure, causing brief disruptions to traffic movement.In response to the developments, India carried out a calibrated military retaliation targeting specific infrastructure believ ed to be linked to hostile activities across the border.Official sources described the action as focused, proportionate and defensive in nature, aimed at preventing further escalation while sending a strong message. Authorities stressed that no civilian areas were targeted and that every step was taken to avoid collateral damage.The government has assured the public that the situation is being closely monitored and remains under control. High level security meetings were held to assess ground realities and prepare for any contingency.While officials refrained from sharing operational details, they reiterated India's firm stance on national security. The developments have once again highlighted the fragile nature of relations betw een the two neighbours and the constant vigilance requ ired to safeguard borders and internal infrastructure.

# F1 Torture: Techie Takes A Big Unexpected Leap?




The Indian working community is absolutely petrified about the United States, H1B visa, and also the F1 work visa. Now let us have a look at the case of a software engineer who has faced the brunt of this crisis.A growing number of Indian tech professionals in the US are rethinking the H1B dream as workplace pressure and visa dependency take a heavy toll. In one such case, a software engineer decided to walk away from a toxic job despite the risks involved.Long working hours, constant stress, and lack of professional growth pushed the techie to a breaking point. Being on an H1B visa made the situation worse, as quitting the job would immediately threaten legal status in the country.Instead of switching employers, which has become increasingly difficult in the current job market, the individual chose a different route. The plan now is to exit the US temporarily and re enter on an F1 student visa. By enrolling in a new academic program, the techie hopes to regain control over life and career, even if it means stepping back into student status after years of work experience.This decision highlights a harsh reality many H1B holders face. The visa often ties employees to unhealthy work environments, leaving them with very limited freedom. While moving back to F1 comes with its own challenges, including strict scrutiny and financial burden, some see it as a safer and more peaceful option than continuing in a damaging job. The story reflects a silent shift where mental health and dignity are starting to matter more than job titles and paychecks.

# Kodi Pandalu Dhamaka: Rs 1.53 Cr Won By Single Person




The Sankranthi season in the Godavari districts is a whole new experience altogether and it comes with its own set of celebrations as well. A massive bet placed during the Sankranti festivities has stunned locals across Andhra Pradesh and become the most talked about incident in the region.The shocking wager reportedly took place in Tadepalligudem, located in West Godavari district, where a single cockfight allegedly resulted in a payout of ?1.53 crore. According to local buzz, the high stakes clash drew enormous crowds, with money flowing in from various corners as the fight progressed. The bout was between roosters owned by Ramesh from Rajahmundry and Prabhakar from Gudivada. As the tension built and the betting amounts kept rising, spectators watched closely, fully aware that the outcome would lead to massive financial consequences.In a dramatic turn of events, Ramesh's rooster emerged victorious, sealing what is now being described as one of the biggest wagers ever recorded in the district during Sankranti. Locals claim such large scale betting is rare even during festival seasons known for traditional cockfights. The sheer amount involved has sparked widespread discussion, disbelief and concern, especially given ongoing police crackdowns on illegal betting activities. While there is no official confirmation from authorities regarding the exact figures, the story has spread rapidly across the region, highlighting how Sankranti celebrations continue to witness risky and extravagant gambling despite repeated warnings.

# Mumbai Polls: Who Won The Tough Fight?



Winning the BMC elections is generally considered as a top priority job for the ruling government as it gives complete control over the Metropolitan city of Mumbai. This time, the elections are almost entirely in favour of the NDA alliance.The Brihanmumbai Municipal Corporation election results announced today have delivered a clear verdict, reshaping Mumbai's civic political landscape in a big way.Counting for all 227 BMC seats concluded earlier today, with the BJP led Mahayuti alliance crossing the majority mark and emerging as the single largest force in the country's richest civic body.As per the latest numbers, the Mahayuti alliance has secured around 118 seats, comfortably above the halfway mark of 114, while opposition parties were left trailing. This outcome effectively ends the three decade long dominance of the Shiv Sena faction led by Uddhav Thackeray over the BMC, marking a historic political shift in Mumbai.Voter participation was encouraging, with turnout recorded at nearly 53 percent, one of the highest seen in over thirty years for BMC elections. The strong turnout reflected high public interest, especially in key local issues such as infrastructure, roads, water supply and governance transparency.Across major wards, the BJP and its allies performed strongly, while Congress, UBT Shiv Sena, MNS and other parties managed pockets of resistance but failed to mount a citywide challenge. Several high profile wards witnessed tight contests and surprise outcomes.

# Americans Must Also Show ID Cards!



United States immigration policies have been largely amplified under the internal trumpet administration and things are not looking good for immigrants. Now it appears that even Americans are under the radar.Homeland Security Secretary Kristi Noem has triggered a fresh national debate after stating that U S citizens should be prepared to show proof of citizenship if questioned during federal immigration enforcement operations.Her remarks came amid stepped up Immigration and Customs Enforcement activity in several American cities, where heightened vigilance and public protests have drawn attention to the methods being used on the ground.According to Noem, during targeted operations aimed at undocumented immigrants, ICE agents may approach people in the surrounding area to verify identity and citizenship. She described this as a routine part of enforcement, arguing that officers must be able to quickly determine who they are dealing with in sensitive situations.While she stopped short of saying citizens must always carry documents, her comments suggested that being able to prove status could help avoid complications during such encounters.The statement has drawn criticism from civil rights advocates and legal experts, who point out that U S law does not require citizens to carry proof of citizenship in public. Critics warn that such expectations could lead to profiling and unnecessary questioning of lawful citizens, particularly in diverse communities. Supporters of the administration, however, argue that the policy focus is on security and efficiency, not harassment.Noem's comments highlight the growing tension around immigration enforcement, civil liberties, and the practical realities faced by both citizens and federal agents in an increasingly charged political climate.

# Trump ICE Army: What Are The Consequences?

United States president, Donald Trump has been going excessively hard against the immigration population and he has commissioned ICE to restrict the immigration process as well.Donald Trump's so called "Big Beautiful Bill" has dramatically reshaped the priorities of the United States immigration system, and the numbers tell a striking story. Under this legislation, the annual budget for Immigration and Customs Enforcement has surged to an astonishing 28 billion dollars. This figure is no longer just high by comparison, it is historic in scale.What makes this increase especially significant is how it stacks up against other major federal law enforcement agencies. ICE's yearly funding now exceeds the combined budgets of the FBI, the Drug Enforcement Administration, the Bureau of Alcohol Tobacco Firearms and Explosives, the US Marshals Service, and even the Bureau of Prisons.Together, these agencies handle everything from counterterrorism and organized crime to drug trafficking, gun violence, witness protection, and the federal prison system. Yet all of them combined now operate with less money than ICE alone.This massive budget expansion highlights a clear policy shift. Immigration enforcement has been elevated above nearly every other area of federal law enforcement. Supporters argue it strengthens border security and national safety. Critics, however, see it as an aggressive and disproportionate investment that prioritizes deportations and detention over broader public safety needs.Ultimately, the ballooning ICE budget reflects how deeply immigration enforcement has been embedded at the center of Trump era governance, redefining what the US government chooses to fund most heavily.

# Big Breaking: ICE Detains 2 Indian Kids!

In what could be considered a major shocker, the ICE has detained 2 Indian students and sent shockwaves across the Indian student community in the United States.Two Indian students were reportedly detained by US Immigration and Customs Enforcement officers at an Indian restaurant in St. Louis Park yesterday afternoon, triggering fresh concerns among the Indian student community in the United States.According to preliminary information, ICE officials conducted a surprise check at the restaurant and questioned several workers present at the location.During the verification process, two Indian students were taken into custody for allegedly violating the terms of their visa status. While official confirmation on the exact charges is still awaited, sources indicate that the students may have been engaged in part time work that was not legally permitted under their visa conditions.The incident has once again highlighted the increasing scrutiny by US immigration authorities, especially at workplaces that employ international students. In recent months, ICE has intensified enforcement actions across multiple states, focusing on unauthorized employment and visa compliance.Student groups and community members are urging Indian



students to remain extremely cautious and strictly follow immigration rules. Experts warn that even a minor violation, particularly related to off campus employment without proper authorization, can lead to detention, visa cancellation, and possible deportation.This development serves as a serious reminder for students to verify the legality of any part time job before accepting it. With immigration enforcement becoming tighter, staying informed and compliant is crucial to avoid life altering consequences.

# Shocker Of The Day? New Scams On H1B and F1 Visas!




The work permit visas in the United States has become a tough proposition for everyone involved, and they are not looking promising in the future either.A fresh controversy has surfaced in the United States after reports of an alleged H1B visa scam targeting F1 students created panic among the Indian student community.According to reports, several international students who were working on OPT were approached by companies promising guaranteed H1B sponsorship. However, once the offer was made, students were allegedly asked to pay large sums of money upfront to process the visa.The companies reportedly demanded that students cover filing charges and legal fees amounting to thousands of dollars, while also forcing them to use a specific private attorney. Immigration experts have clearly stated that US law does not allow employers to shift mandatory H1B filing costs onto employees. Any such demand is considered illegal and exploitative.Many students, worried about their visa status and limited job options, fell into the trap believing it was their only chance to stay back in the US. Legal experts warn that agreeing to such arrangements can lead to serious consequences, including visa rejection, future immigration bans, or even deportation.Student associations are now urging F1 students to be extremely cautious and verify employers before agreeing to any sponsorship. They are also advising students to report such practices to authorities. As scrutiny on visa misuse increases, this incident highlights how vulnerable international students continue to be within the US immigration system.


# The Trump Tsunami: Indians Under Extreme Pressure!

The Indian community has come under a serious bit of repercussion under the leadership of Donald Trump in the United States. Tightened US visa norms are beginning to show a clear ripple effect back home, with Indian education loan companies coming under visible financial pressure.Over the last few years, overseas education, especially to the United States, has been one of the biggest drivers for education loans in India. Now, with stricter visa scrutiny, delays, and higher rejection rates, that growth engine appears to be slowing.According to industry observers, a significant portion of education loan portfolios is linked to students heading to the US. As visa approvals become uncertain, many students are either postponing their plans or cancelling them altogether.This directly impacts loan disbursements, while repayment risks are also rising for loans already issued. Students who fail to secure visas are often left without the overseas income prospects that were factored into repayment plans.Non banking finance companies that focus heavily on education loans are feeling the heat more than traditional banks. Some lenders have already started tightening their own lending norms, increasing collateral requirements, or reducing exposure to



certain countries. Analysts warn that if the situation continues, loan defaults could rise, affecting profitability and investor confidence.Experts suggest that lenders may need to diversify beyond US focused education loans and explore domestic education or alternative overseas markets to manage long term risk.







# రోహిత్ కెప్టెన్సీ తొలగింపు వెనుక అయనే ? బయటపెట్టిన మాజీ..!



గతేడాది భారత వన్డే జట్టు కెప్టెన్సీ నుంచి రోహిత్ శర్మ(తీశీష్ట్రఱ్ ంష్ట్రుతీఝ)ను సెలెక్టర్లు అనూహ్యంగా తప్పించారు. రోహిత్ శర్మ స్థానంలో శుభ్ మన్ గిల్ ను వన్డే జట్టు కెప్టెన్ గా నియమించారు. 2027లో జరిగే వన్డే వరల్డ్ కప్ ను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లో ఛీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ చెప్పుకొచ్చాడు. అయితే అంతకు మించి రోహిత్ ను కెప్టెన్సీ నుంచి తప్పించాలన్న నిర్ణయం వెనుక ఎవరున్నారనే అంశాన్ని టీమిండియా మాజీ క్రికెటర్ ఒకరు బయటపెట్టారు.ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ గెల్చుకున్నతర్వాత రోహిత్ శర్మ ఊహించని విధంగా కెప్టెన్సీ కోల్పోయాడు. ఇందుకు 2027 వరల్డ్ కప్ అవసరాల్ని బీసీసీఐ, సెలెక్టర్లు కారణంగా చూపినా.. రోహిత్ శర్మను తప్పించడంపై ఫ్యాన్స్ మండిపడ్డారు. ఇదో అనవసర నిర్ణయమని, చాలా కఠినమైనదని విమర్శించారు. అయితే ఈ నిర్ణయాన్ని సెలక్షన్ కమిటీ చీఫ్ గా అజిత్ అగార్కర్ అధికారికంగా ప్రకటించినప్పటికీ, ఈ నిర్ణయంలో టీమ్ ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ముఖ్యమైన పాత్ర పోషించారని భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ (మ్ఖఅశీఊ ుఱఖ్ఘతీఎ) అభిప్రాయపడ్డాడు.అయితే రోహిత్ ను కెప్టెన్సీ నుంచి తప్పించడం వెనుక ప్రధాన కారణం ఏంటో తనకూ తెలియదని స్పోర్ట్స్ టుడేతో మాట్లాడుతూ మనోజ్ తివారీ పేర్కొన్నాడు. ఛీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్(ఖఱఊత్ ఖస్త్రుతీఝుతీ)కు బలమైన వ్యక్తిత్వం ఉందని, అతను కఠినమైన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడని నిర్ణయాత్మక నాయకుడని తివారీ తెలిపాడు. అయితే అతను తన భుజం నుండి తుపాకీని పేల్చడానికి వేరొకరిచే ప్రభావితమయ్యాడా అని అనుమానం వ్యక్తం చేశాడు. ఒకటి ప్లస్ వన్ రెండుకు సమానం అయ్యేలా తెరవెనుక చాలా జరుగుతుందన్నాడు. కోచ్ ఇన్ పుట్ లేకుండా ఛీఫ్ సెలెక్టర్ ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేడన్నాడు.అలాగే ప్రస్తుత జట్టు ఎంపికలపైనా మనోజ్ తివారీ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ప్లేయింగ్ శ×ని ఎంచుకోవడంలో చాలా అస్థిరతలు ఉన్నాయని, వన్డే మ్యాచ్‌లను చూడటంలో తనకు ఆసక్తి తగ్గిందని కూడా వెల్లడించ్నా. టీ20 ప్రపంచ కప్ విజేత, ఛాంపియన్స్ ట్రోఫీ విజేత కెప్టెన్‌ను తొలగించి, అతని స్థానంలో కొత్త వ్యక్తిని నియమించడం అనవసరంగా అనిపిస్తుందన్నాడు. రోహిత్‌తో ఆడిన తనకు అతనితో అనుబంధం ఉందని, ప్రపంచవ్యాప్తంగా అభిమానులకు ఓ క్రికెటర్‌కు అగౌరవంగా అనిపించిందన్నాడు.

# ఆ ఆంధ్రోడు ఆల్‌రౌండర్ కాదు:మహమ్మద్ కైఫ్


టీమిండియా మేనేజ్‌మెంట్‌పై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ మరోసారి విమర్శలు గుప్పించాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ఏ ప్రాతిపదికన భారత జట్టును ఎంపిక చేశారో తనకు అర్థం కావడం లేదన్నాడు. జట్టులో ఆంధ్ర ప్లేయర్ అయిన నితీష్ కుమార్ రెడ్డి పాత్ర ఏంటని ప్రశ్నించాడు. అతను అసలు ఆల్‌రౌండరే కాదని స్పష్టం చేశాడు. నితీష్ కుమార్ రెడ్డిని పార్ట్‌టైమ్ బౌలర్ అనాలని సూచించాడు.న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ ఒక మ్యాచ్ గెలిచి, మరో మ్యాచ్ ఓడిన సంగతి తెలిసిందే. దాంతో ఆదివారం జరిగే మూడో వన్డే సిరీస్ డిసైడర్‌గా మారింది. భారత బ్యాటింగ్ విభాగం బలంగా ఉన్నా.. బౌలింగ్ బలహీనంగా కనిపిస్తోంది. మూడో వన్డే నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన మహమ్మద్ కైఫ్ భారత జట్టు ఎంపిక తీరును తప్పుబట్టాడు.'న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టు నాకు అస్సలు అర్థం కావడం లేదు. పిచ్ స్లోగా ఉన్న రాజ్‌కోట్‌లో నలుగురు పేసర్లతో బరిలోకి దిగారు. కానీ న్యూజిలాండ్ మాత్రం ముగ్గురు స్పిన్నర్లతోనే ఆడింది. న్యూజిలాండ్ ఇక్కడి పరిస్థితులను బాగా అర్థం చేసుకుంది. స్పిన్ వారికి బలం కాకపోయినప్పటికీ, వారు పిచ్‌ను బాగా అంచనా వేశారు. అసలు భారత తుది జట్టు ఎంపిక నాకు అర్థం కాలేదు.అలాగే జట్టులో నితీష్ కుమార్ రెడ్డి పాత్ర ఏంటో కూడా అర్థం కావడం లేదు. హెడ్ కోచ్, మేనేజ్‌మెంట్ అతని పాత్ర ఏంటో తెలియజేయాలి. నితీష్ కుమార్ రెడ్డి ఆల్‌రౌండర్ కాదు. అతను కేవలం బ్యాటర్ మాత్రమే. ఈ విషయాన్ని భారత జట్టు ఎంత త్వరగా అర్థం చేసుకుంటే వారికి అంత ప్రయోజనం ఉంటుంది. నితీష్‌ను ఆడిస్తున్నప్పుడల్లా కెప్టెన్ ఇబ్బంది పడుతున్నాడు. అతను ఆల్‌రౌండర్ అని చెప్పడం సరికాదు. అతను జట్టులో ఉంటాడు కానీ బౌలింగ్ చేయడు. అతను భారత్‌కు ఆరో బౌలింగ్ ఆప్షన్ కాదు. నిజానికి అతను పార్ట్‌టైమ్ బౌలర్ మాత్రమే. ఏదో వేయాలి కాబట్టి బౌలింగ్ చేస్తాడు.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు.వికెట్ టేకర్ అయిన అర్ష్‌దీప్ సింగ్‌ను తొలి రెండు వన్డేల్లో ఎందుకు ఆడించలేదని కైఫ్ ప్రశ్నించాడు. 'వికెట్ టేకర్ అయిన అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని ప్రసిధ్ కృష్ణను ఆడిస్తున్నారు. ఒకటి, రెండు మ్యాచ్‌ల్లో తప్పా అతను పెద్దగా రాణించిందేం లేదు. ఒకటి, రెండు వికెట్లు తీసినా.. ధారళంగా పరుగులిస్తాడు.280 రన్స్ తక్కువ కాబట్టే టీమిండియా రెండో వన్డేలో విజయం సాధించలేకపోయిందని ఎవరైనా అంటే.. నేను భారత్ వరల్డ్ కప్ గెలవలేదని చెబుతాను. 270-280 పరుగులు చేసి కూడా మ్యాచ్‌లు ఎలా గెలవాలో టీమిండియా నేర్చుకోవాలి. డ్యూతో సంబంధం లేకుండా గెలవడం అలవాటు చేసుకోవాలి. డ్యూ పరిస్థితుల్లో కూడా బౌలింగ్ చేయడం నేర్చుకోవాలి.'అని కైఫ్ సూచించాడు.

# ఈసారి పండగ సినిమాలు ఏడాది మధ్యలో వచ్చి ఉంటే?



ఇటీవల కాలంలో ఏ సంక్రాంతికి లేని విధంగా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఐదు అచ్చ తెలుగు థియేటర్ లో విడుదలయ్యాయి. ఒకటి తర్వాత ఒకటి చొప్పున బ్యాక్ టు బ్యాక్ విడుదలైన ఈ సినిమాల ఫలితమేంటి? ఏ సినిమా హిట్ కొట్టింది? మరే సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది? లాంటి ప్రశ్నలకు సమాధానాలు తెలుగునాట చిన్న పిల్లాడికి కూడా తెలిసిన ముచ్చట్లే. ఇలాంటి వేళ ఒక ఆసక్తికర అంశం మీద చర్చ నడుస్తోంది. దీనికి కారణం.. సినిమాలు బాగుండి కూడా తగినన్ని థియేటర్లు సర్దుబాటు చేయలేని పరిస్థితి.అందుకే.. ఇప్పుడో కొత్త చర్చ మొదలైంది. సంక్రాంతి సినిమాలుగా విడుదలైన ఐదు సినిమాల్లో ఏడాది మధ్యలో ఏదో ఒక వారంలో విడుదలైతే వేటి పరిస్థితి ఎలా ఉండేది? అన్నది ప్రశ్నగా మారింది. ఇదే విషయాన్ని పలువురితో మాట్లాడినప్పుడు.. ఆసక్తికర అంశాలు వచ్చాయి. అదేమంటే.. ఈ సంక్రాంతి సీజన్ కు మొదలైన మొదటి సినిమా ప్రభాస్ లాంటి స్టార్ హీరో నటించిన 'ది రాజా సాబ్ల ఫలితం ఏమిటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.ఇదే సినిమా సంక్రాంతి రేసులో కాకుండా.. విడిగా విడుదలై ఉంటే? అన్న ప్రశ్నకు చూస్తే.. సమాధానం వేరుగా వచ్చే పరిస్థితి. ఎందుకంటే.. ఇప్పుడున్న పరిస్థితుల్లో మౌత్ టాక్ ఇచ్చే ఎఫెక్టు అంతా ఇంతా కాదు. దీనికి తోడు టికెట్ ధరలు పెరగటం మరో అంశం. వీటన్నింటికి మించి మరో ఇబ్బందికర అంశం ఉంది. అదేమంటే.. ఒకటికి నాలుగు సినిమాలు చూసే ఆప్షన్ ఉండటం.. పండుగ సెలవుల్లో వీలైనన్ని ఎక్కువ సినిమాలు చూడాలన్న ఆలోచనతో ఉన్న వాటిల్లో చాలా బాగున్న వాటినే చూడాలన్న ఎంపిక చేసుకునే మైండ్ సెట్ ప్రేక్షకుల్లో ఉంటుంది.దీంతో.. చూడాల్సిన సినిమాల్ని సైతం మిస్ చేసుకునే పరిస్థితి. ది రాజాసాబ్ పక్కాగా పండగకే రావాల్సిన అవసరం లేదు. ఈ జోనర్ మూవీ ఏడాదిలో ఎప్పుడు వచ్చినా ఫర్లేదు. దీనికి తోడు ప్రభాస్ లాంటి స్టార్ హీరో సినిమా అయినప్పుడు.. అవసరమైనన్ని స్క్రీన్లు అప్పజెప్పే పరిస్థితి పండుగ వేళకు లేకపోవటం ఒక మైనస్ గా చెప్పాలి. సంక్రాంతి రేసులో భాగంగా విడుదలైన రెండో మూవీ.. మెగాస్టార్ నటించిన మన శంకర వరప్రసాద్ గారు.ఈ మూవీ ఫలితం ఎలా ఉంది. ప్రేక్షకుల ఆదరణ ఎలా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అదరగొట్టే కలెక్షన్లతో దూసుకెళుతున్న ఈ మూవీ.. పక్కాగా సంక్రాంతికే రావాల్సిన అవసరం లేదు. ఈ మూవీకి కూడా పక్కాగా పండగ వేళలోనే రిలీజ్ చేయాల్సిన అవసరం లేదు. పండగ్కి రావటం.. ఆ వెంటనే మరిన్ని సినిమాలు విడుదలకు క్యూలో ఉండటంతో.. స్క్రీన్లు అవసరమైనంత రఖారీగా ప్లాన్ చేయలేని పరిస్థితి.ప్రేక్షకులు పాజిటివ్ గా రియాక్టు అవుతున్నా.. మిగిలిన సినిమాలకు దారి చూపించక తప్పనిసరి కావటంతో.. స్క్రీన్లను త్యాగం చేయక తప్పని పరిస్థితి. సంక్రాంతి రేసులో విడుదలైన మూడో మూవీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. నిజానికి పండుగ రేసులో కాకుండా మిగిలిన సమయంలో విడుదలై ఉంటే.. ఫలితం మరోలా ఉండేదన్న వాదన వినిపిస్తోంది. ఈ సినిమాకు అవసరమైనన్ని స్క్రీన్లు సర్దుబాటుతో కిందా మీదా పడిన పరిస్థితి. అయినా.. అనుకున్నంతగా సర్దలేని పరిస్థితి. ఈ మూవీని చూస్తే అర్థమయ్యేదొక్కటే.. రైట్ మూవీ.. రాంగ్ టైమింగ్ అన్న మాట వినిపిస్తోంది.ఆ తర్వాత విడుదలైన చివరి రెండు సినిమాలు.."అనగనగా ఒక రాజు, నారీ నారీ నడుమ మురారి".ఈ రెండు సినిమాల్లో అనగనగా ఒక రాజు సంక్రాంతికి సెట్ అయ్యే మూవీగా చెప్పాలి. ఏడాది మధ్యలో కంటే కూడా సంక్రాంతి పండుగ వేళలో విడుదల కావటమే కరెక్టు అన్న మాట వినిపిస్తోంది. ఇక.. శర్వానంద్ నటించిన 'నారీ నారీ నడుమ మురారి' మూవీ విషయానికి వస్తే.. ఏడాది మొత్తంలో ఏ టైంలో అయినా ఈ మూవీ విడుదలై ఉంటే.. ఫలితం మరోలా ఉండేది. ఇలా ఈ పండక్కి విడుదలైన సినిమాల్లో అత్యధికం ఏడాది మొత్తంలో ఎప్పుడు విడుదలైనా సక్సెస్ అయ్యే పరిస్థితి. పండుగ హడావుడిలో కాకుండా.. విడి రోజుల్లో విడుదలై ఉంటే.. ఇప్పుడు దక్కిన విజయానికి మించి సొంతమయ్యేదన్న అభిప్రాయం పలువురి నోట వినిపించటం గమనార్హం. మీరేమంటారు?


# కళ్యాణిని ఒప్పించడానికి చాలా కష్టపడ్డాడట



దురంధర్ చిత్రంతో రికార్డులు బ్రేక్ చేస్తున్న రణ్ వీర్ సింగ్ రెట్టించిన ఉత్సాహంతో కెరీర్ లో ప్రయోగాలకు సిద్ధమవుతున్నాడు. తదుపరి దురంధర్ సీక్వెల్ వేసవిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రం చాలా కొత్త రికార్డులను నెలకొల్పుతూ ఇండియాలో చాలామంది పాన్ ఇండియా హీరోలకు సవాల్ విసురుతుందని అంచనా వేస్తున్నారు. 2025 ముగింపును ఘనంగా కానిచ్చేసిన రణ్ వీర్ ఫర్హాన్ దర్శకత్వంలోని డాన్ 3 ఆఫర్ ని వదులుకోవడం ఆశ్చర్యపరిచింది. అదే సమయంలో జాంబీ మూవీ తెరపైకొచ్చింది.2025లో మలయాళ చిత్రసీమలో సెన్సేషన్ గా మారింది కళ్యాణి ప్రియదర్శిణి. తన స్నేహితుడు దుల్కార్ సల్మాన్ నిర్మించిన లోకా- ది చాప్టర్ 1 సంచలన విజయం సాధించి, పాన్ ఇండియాలో హాట్ టాపిగ్గా మారింది. ఇలాంటి సమయంలో రణ్ వీర్ తన తదుపరి చిత్రానికి కళ్యాణి ప్రియదర్శినిని కథానాయికగా ఎంపిక చేసుకోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్.. సౌత్ ఇండియా సెన్సేషన్ కళ్యాణి ప్రియదర్శన్ కాంబినేషన్‌లో భారతదేశంలో నెవ్వర్ బిఫోర్ అనిపించేలా జాంబీ థ్రిల్లర్ 'ప్రళయ్' తెరకెక్కుతుందని చర్చ సాగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ తన బాలీవుడ్ అరంగేట్రం విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని కూడా తెలుస్తోంది. తన తండ్రి ప్రియదర్శన్ బాలీవుడ్‌లో దిగ్గజ దర్శకుడు అయినా కళ్యాణి మాత్రం సరైన కథ కోసం ఎదురుచూసారు. ముఖ్యంగా జాంబీ థ్రిల్లర్ లాంటి భిన్నమైన జోనర్‌లో హిందీ కి పరిచయం కావడం తనకు కొంచెం సందేహంగా అనిపించిందట.దీంతో రణవీర్ సింగ్ స్వయంగా రంగంలోకి దిగి కళ్యాణికి ఫోన్ చేసి మాట్లాడినట్లు సమాచారం. ఈ సినిమాను రణవీర్ తన సొంత బ్యానర్ 'మా కసమ్ ఫిల్మ్స్' లో నిర్మిస్తున్నారు. అతడు స్వయంగా కథలోని వైవిధ్యాన్ని, దర్శకుడు జై మెహతా విజన్‌ను కళ్యాణి ప్రియదర్శన్ కి వివరించారు. రణవీర్ మాటలతో సంతృప్తి చెందిన కళ్యాణి వెంటనే ఈ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. దీనికోసం కొంత సమయం పట్టింది.. కానీ చివరికి కళ్యాణి ఓకే చెప్పిందని తాజాగా కథనాలొస్తున్నాయి.ఈ సినిమా కథాంశం గురించి కూడా ఇప్పటికే కొన్ని లీకులు ఉన్నాయి. ఇది హాలీవుడ్ లో తెరకెక్కిన 'ఐయామ్ లెజెండ్, వరల్డ్ వార్ జెడ్ తరహా మూవీ. ఈ చిత్రానికి 'స్కామ్ 1992' ఫేమ్ జై మెహతా దర్శకత్వం వహిస్తుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇది పోస్ట్-అపోకలిప్టిక్ జాంబీ సర్వైవల్ థ్రిల్లర్. హాలీవుడ్ సినిమా 'వరల్డ్ వార్ జెడ్' తరహాలో భారీ విజువల్ ఎఫెక్ట్స్‌తో ముంబై నగరాన్ని ఒక శిథిలమైన లోకంగా చూపించబోతున్నారని తెలిసింది. జాంబీ వైరస్ సోకిన మనుషుల కారణంగా ఒక ద్వీపం నిర్మానుష్యంగా మారుతుంది. అక్కడ భార్యాభర్తలైన రణవీర్ సింగ్- కళ్యాణి ప్రియదర్శన్ ఎలాంటి సాహసాలు చేసారు? అనేదే సినిమా. జాంబీలు చుట్టుముట్టిన ఒక విపత్కర పరిస్థితుల్లో వారు ఎలా ప్రాణాలు కాపాడుకున్నారు? అనేదే కథాంశం.2026 జూలై లేదా ఆగస్టులో ఈ సినిమా షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉందని కూడా తెలుస్తోంది. ఈ చిత్రానికి కళ్యాణి క్రేజ్ మాలీవుడ్ మార్కెట్ కి కలిసొస్తుందని రణ్ వీర్ బృందం భావిస్తున్నారు. మలయాళంలో కళ్యాణి నటించిన 'లోకా: చాప్టర్ 1 - చంద్ర' గతేడాది బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడమే కాకుండా 300 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. అందులో ఈ సెన్సిటివ్ బ్యూటీ చేసిన యాక్షన్ సీక్వెన్స్‌లు చూసి 'ప్రళయ్' మేకర్స్ ఆమెను ఎంచుకున్నారు. తెలుగులో 'హలో' లాంటి రొటీన్ బోరింగ్ చిత్రంలో నటించి ఫ్లాపైన కళ్యాణి ఇప్పుడు బాలీవుడ్ లో పూర్తి ప్రయోగాత్మక సినిమాని ఎంపిక చేసుకుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.రణవీర్ సింగ్ ఇటీవల నటించిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద 1200 కోట్లకు పైగా వసూళ్లు సాధించి భారీ సక్సెస్‌లో ఉంది. ఈ జోష్‌తోనే 'ప్రళయ్' సినిమాను పాన్ ఇండియా స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని, బడ్జెట్ పరంగా రాజీ అన్నదే లేకుండా పెడుతున్నారని కూడా టాక్ నడుస్తోంది. షూటింగ్ ప్రారంభ తేదీ సహా, ఇతర నటీనటుల వివరాలు మునుముందు వెల్లడిస్తారని సమాచారం.

# సేతుపతి సైలెంట్ గానే మెప్పించేట్టున్నాడుగా!

సౌత్ లోని బెస్ట్ యాక్టర్లలో విజయ్ సేతుపతి కూడా ఒకరు. కోలీవుడ్ నటుడిగా జర్నీని మొదలుపెట్టిన విజయ్ సేతుపతి తర్వాత వేరే భాషల్లోకి కూడా ఎంట్రీ ఇచ్చి అన్నీ భాషల్లోనూ ఆకట్టుకున్నారు. పిజ్జా మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన ఆయన ఎన్నో గొప్ప సినిమాలతో తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకున్న విజయ్ సేతుపతి తెలుగులో కూడా పలు సినిమాలు చేస్తూ తన




నటనతో ఆడియన్స్ ను ఫిదా చేశారు.ఓ వైపు హీరోగా నటిస్తూనే మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినిమాలు చేస్తున్న విజయ్ సేతుపతి కెరీర్ లో చాలా బిజీగా ఉన్నారు. వరుస సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉండే ఆయన తెలుగులో డ్యాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో స్లమ్ డాగ్ అనే సినిమాను చేస్తుండగా, త్వరలోనే ఆ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. రీసెంట్ గా ఈ మూవీ నుంచి సేతుపతి బర్త్ డే సందర్భంగా ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేయగా, ఆ లుక్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది.అయితే అదే రోజున విజయ్ సేతుపతి పుట్టిన రోజుని పురస్కరించుకుని ఆయన నటించిన మరో మూవీని కూడా ఇంట్రడ్యూస్ చేస్తూ టీజర్ ను రిలీజ్ చేశారు. అదే గాంధీ టాక్స్. అయితే ఈ మూవీ సైలెంట్ సినిమా అవడం విశేషం. సైలెంట్ మూవీ ఎరాను మళ్లీ వెనక్కి తీసుకొస్తున్నామని చిత్ర యూనిట్ అందరినీ టీజర్ లో ఎగ్జైట్ చేసింది. ఈ సినిమాలో క్యాస్టింగ్ కూడా భారీగానే ఉంది.గాంధీ టాక్స్ లో అరవింద్ స్వామి, అదితిరావు హైదరి లాంటి క్యాస్టింగ్ నటించడం సినిమాపై ఆసక్తిని పెంచుతుంది. సినిమా టైటిల్ కు తగ్గట్టే ఇది గాంధీ చుట్టూ తిరిగే కథ అని టీజర్ చూస్తుంటే అర్థమవుతుంది. గాంధీని మనం రెగ్యులర్ గా చూసే కరెన్సీ తో ఏమేం పనులు జరుగుతాయనేది సినిమాలో చూపించబోతున్నట్టున్నారు. సినిమాలోని పాత్రలు మాట్లాడకుండా సైలెంట్ గా ఉన్నా, డబ్బు మాట్లాడుతుందనేది డైరెక్టర్ ఆంతర్యం అయ్యుండొచ్చు.టీజర్ మొత్తంలో ఎక్కువగా గాంధీ ఉన్న షాట్స్ తీసి, వాటినే టీజర్లో చూపించగా, సినిమాలో సేతుపతి చాలా ఇంట్రెస్టింగ్ రోల్ ను ప్లే చేసినట్టు తెలుస్తోంది. కిషోర్ పాండురంగ్ బెలేకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను రాజేష్ కేజ్రీవాల్, మీరా చోప్రా నిర్మించగా, ఏ ఆర్ రెహమాన్ గాంధీ టాక్స్ కు సంగీతం అందిస్తున్నారు. సైలెంట్ మూవీ కావడంతో ఈ సినిమాకు రెహమాన్ సంగీతమే ఎక్కువగా మాట్లాడుతుందనుకోవచ్చు. జనవరి 30న గాంధీ టాక్స్ రిలీజ్ కానుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM